ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 02-07- 2026 సంపుటి: 17, సంచిక: 89, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## వచ్చే ఎన్నికల్లో

# 'కారు' తుక్కు తుక్కే

- ప్రజలకు అప్పులు.. కేసీఆర్ కుటుంబానికి ఆస్తులా?
- బీఆర్ఎస్‌ను 'ఫాంహౌస్ రాష్ట్ర సమితి'గా మార్చుకోండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, జూలై 1 (ప్రజాకలం) : బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజల నెత్తిన రూ. 8లక్షల కోట్ల మేర అప్పుల భారం మోపారని, కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్ల ఆస్తులను వెనకేసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి 'ఎక్స్' (ట్విట్టర్)లో ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అవినీతి డబ్బుతో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినందుకే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని రాజకీయంగా బొంద పెట్టారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండి.. నిరంతరం ఫాంహౌస్ కే పరిమితమైన కేసీఆర్ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను ఇకపై ఎఫ్ఆర్ఎస్ (ఫాంహౌస్ రాష్ట్ర సమితి)గా మార్చుకునే సమయం ఆసన్నమైందని ఎద్దేవా చేశారు. సొంత చెల్లి, బావ ఫోన్లను సైతం ట్యాప్ చేయించిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రోజు సభ్యత, సంస్కృతి గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల నిర్ణయం ప్రకారం 'కారు' తుక్కు తుక్కు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

**ధరణి, భూభారతి.. పోర్టళ్ల అక్రమాలపై ప్రత్యేక కమిటీ**

ధరణి, భూభారతి పోర్టళ్లలో జరిగిన అక్రమాల నిగ్గుతేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన లోనే భద్రతా లోపాలు ఉండటం, కొన్ని అక్రమ శక్తులు అనధికారిక ఎంట్రీలు చేసినట్లు గుర్తించిన నేపథ్యంలో నష్టనివారణకు చర్యలు ప్రారంభించింది.

తరువాయి 2వ పేజీలో...

## ఆదాయ పెంపుపై సీరియస్‌గా

# దృష్టి పెట్టండి

## ఇందుకోసం చేజింగ్ సెల్‌ను ఏర్పాటు చేయండి అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్, జూలై 1 (ప్రజాకలం) : ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని (పన్నులు, ఇతర రాబడులను) వంద శాతం వసూలు చేయడంపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హెచ్ఎండీఏ, టీజీఐఐసీలు ఆదాయ వనరులను పెంచుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆదాయ సమీకరణపై బుధవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్ఆర్డీ)లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలంటే నిధుల సమీకరణే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనుల శాఖల వంటి కీలక రాబడి విభాగాల్లో ఎక్కడా ఆదాయ లీకేజీలు లేకుండా కఠిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదాయ సమీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక 'చేజింగ్ సెల్'ను ఏర్పాటు చేయాలన్నారు. ఊహాజనితంగా కాకుండా, వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలని సీఎం చెప్పారు. ప్రాజెక్టుల వారీగా నిధుల కేటాయింపుల్లో భూసేకరణకు మొదటి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను 'ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ)' ప్రక్రియకు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. నిధుల సమీకరణ, రాబడి పెంపు విషయంలో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని, ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ నిర్వహణకు ఏఐని వాడండి**

మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్).. భారత్‌లోకి తొలిసారిగా ఫిజికల్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకోసం అబుదాబీ కేంద్రంగా ఉన్న టెక్నాలజీ సంస్థ 'అనలాగ్'తో కలిసి ఎంఈఐఎల్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఎంసీఆర్‌హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో.. ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణా రెడ్డి, అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈవో అలెక్స్ కిప్‌మన్

తరువాయి 2వ పేజీలో...

## బాబ్లీ ప్రాజెక్టు నుండి

# 14 గేట్ల ఎత్తివేత..!

- సుదీర్ఘంగా నాలుగు నెలల పాటు నీటి ప్రవాహం
- సిడబ్ల్యుసి రెండు రాష్ట్రాల అధికారుల సమీక్షంలో గేట్ల ఎత్తివేత
- ఎగువ భాగము నుండి దిగువ భాగమునకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు వరకు నీటి ప్రవాహం
- ప్రాజెక్టుతోపాటు నదిలో గతం కంటే ఈసారి తక్కువ నీరు

నిర్మల్ జూలై 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) మహారాష్ట్ర ప్రాంతంలోని ధర్మాబాద్ తాలూకా బాబ్లీ బంధార ప్రాజెక్టు లోని 14 గట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టు గతంలో వివాదంలో ఉండగా ప్రాజెక్టు కట్టడం నిలిపివేయలని ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో గతంలో చంద్రబాబు నాయుడు హయంలో వివాదంగా మారగా, దీనితో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అడ్డుకట్టగా బాబ్లిక్ ప్రాజెక్ట్ నిలిచిందని రెండు రాష్ట్రాల వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు పిలుపుమేరకు ఈ వివాదానికి ప్రత్యేక త్రిసభ్య కమిటీ వేశారు.

తరువాయి 2వ పేజీలో...



## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు

# అక్రిడేషన్ కార్డులు జారీ

- డీపీఆర్వో వంగరి శ్రీధర్
- అక్రిడేషన్ కార్డుల జారీపై దుష్ప్రచారం, ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు
- జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం



జగిత్యాల్ ప్రతినిధి జూలై 1 (ప్రజాకలం) జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్ తెలిపారు. బుధవారం జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## నితిన్ నబీన్ పర్యటన

# అట్టర్ ఫ్లాప్

- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తాను దీనిపై సీఎంతో మాట్లాడతా?
- యాదగిరిగుట్ట అభివృద్ధి కోసమే కమిటీ
- టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్



హైదరాబాద్, జూలై 1 (ప్రజాకలం) : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు? కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా.. ఎందుకు పట్టించుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త్ భారత్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు.

తరువాయి 2వ పేజీలో...




## ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు

# అడుగులు వేయాలి

- ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి,జూలై 01: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని,ప్రతి రైతు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు.బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ తన 60 సంవత్సరాల జీవితంలో ఈ ప్రాంతం నీటి కోసం పడిన ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశానని, ఎస్ఆర్ఎస్పీ డి-83,డి-86 కాలువల రాకతో ఈ ప్రాంత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధికంగా 1.20 నుంచి 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు పెద్దపల్లి నియోజకవర్గంలోనే ఉందన్నారు.డి-86 కింద 87 వేల ఎకరాలు,డి-83 కింద 35 వేల ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు.ప్రస్తుతం నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న దిగుబడులు అధికంగా వస్తున్నాయని,ఈ సీజన్‌లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం,27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు.రైతులకు ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే చెల్లింపులు అందుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించిన ఆయన,

తరువాయి 2వ పేజీలో...

# విజయ్ సర్కార్‌పై కుట్ర

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్

- టీవీకే ఎమ్మెల్యేతో యూట్యూబర్ బేరసారాలు
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐదుగురి అరెస్టు
- నిందితులు డీఎంకే మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ అనుచరులు



చెన్నై, జూలై 1: తమిళనాడులోని విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 35 కోట్లు ఆఫర్ చేసిన ఆరోపణపై ఒక యూట్యూబర్ సహా ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పార్టీ మారాలని ఒత్తిడి చేస్తూ తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీకి చెందిన పదిమంది శాసనసభ్యులకు తలా ముప్పై ఐదు కోట్ల రూపాయలు ఇచ్చేందుకు బేరసారాలు జరిపారన్నది ఆరోపణ. అరెస్టయిన ఐదుగురు వ్యక్తులు డీఎంకేకు చెందిన మాజీమంత్రి సెంథిల్‌బాలాజీ అనుచరులు. కృష్ణగిరి జిల్లా ఊత్తాంగరై నియోజకవర్గ టీవీకే ఎమ్మెల్యే ఎన్.ఇళయరాజాకు ఇటీవల ఓ యూట్యూబర్ ఫోన్ చేసి ఈ బేరసారాలు జరపటంతో ఆయన గ్రేటర్ చెన్నై పోలీసు కమిషనర్ అమల్‌రాజ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలంటూ ట్రిప్లికేన్ పోలీసులను కమిషనర్ ఆదేశించారు. దీనిపై ప్రత్యేక దళం పోలీసులు లోతైన విచారణ జరిపి చెన్నై ఆరుంబాక్కం ప్రాంతానికి చెందిన యూట్యూబర్ తిరునావుక్కరసును అరెస్టు చేశారు. దర్యాప్తులో అతడు వెల్లడించిన వివరాల ఆధారంగా తిరుచ్చికి చెందిన నరేష్, చెన్నైకి చెందిన త్యాగరాజన్‌లను అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ, ఆయన సోదరుడు అశోక్‌కుమార్, వీరి అనుచరులకు సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో కనుగొన్నారు. ఆ మేరకు కరూర్‌లో ఉన్న సెంథిల్‌బాలాజీ అనుచరుడు, ప్రముఖ ఫైనాన్స్ సంస్థ అధినేత రమేష్, శక్తిమెస్ నిర్వాహకుడు కార్తీలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరినీ బుధవారం చెన్నైకి తీసుకొచ్చి రహస్య ప్రదేశంలో విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఇక తిరునావుక్కరసు, నరేష్, త్యాగరాజన్‌లను పోలీసులు ఎగ్మూరు కోర్టులో హాజరుపరచగా 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు.

**ఓ ప్రధాన పార్టీ సూచనలతోనే..**

చెన్నై నుంచి ఇండియన్ పొలిటికల్ డెమోక్రటిక్ స్ట్రాటజీస్(ఐపీడీఎస్) అనే అభిప్రాయ సేకరణ సంస్థ తరపున మాట్లాడుతున్నానంటూ తిరునావుక్కరసు అనే వ్యక్తి ఇటీవల టీవీకే శాసనసభ్యుడు ఇళయరాజాకు ఫోన్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# ఆదాయ పెంపుపై సీరియస్‌గా దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన తదుపరి తరం ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలు, హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాల గురించి వారు ముఖ్యమంత్రికి వివరించారు. సెన్సర్లు, రోబోటిక్స్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో ట్రాఫిక్ రద్దీని ముందుగానే గుర్తించడం, సిగ్నళ్లను స్వయంచాలకంగా నియంత్రించడం, నీటి లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు గ్రీన్ కారిడార్ కల్పించడం వంటివి సాధ్యమవుతాయని సీఎంకు తెలిపారు. కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న అవకాశాలను ఆయనకు వివరించగా.. రాజధాని హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను వినియోగించాలని సీఎం వారికి సూచించారు. నగరంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నళ్లనూ ఒకే వ్యవస్థలో అనుసంధానం చేసి, ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా స్వయంచాలకంగా పనిచేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను సైతం పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా సాంకేతికతను ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈవో, హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీ బి.అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పరిస్థితులకు తగ్గట్టుగా..**

చెరి సగం భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్ కోసం రానున్న మూడు నుంచి నాలుగేళ్లలో 30 కోట్ల డాలర్ల నుంచి 50 కోట్ల డాలర్ల (సుమారు రూ.2,850 కోట్ల నుంచి రూ.4,750 కోట్లు) వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి చెప్పారు. ఫిజికల్ ఇంటెలిజెన్స్‌లో.. యంత్రాలు కేవలం ప్రోగ్రామింగ్‌పై ఆధారపడకుండా, పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించడం, సముచిత నిర్ణయాలు తీసుకోవడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటాయని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాలు ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్, సెక్యూరిటీ వంటి కీలకమైన సమస్యలను పరిష్కరించేందుకు ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, విద్యుత్ గ్రిడ్ సామర్థ్యం పెంపుతో పాటు విద్య, ఆరోగ్య రంగాల్లో ఈ సొల్యూషన్స్‌ను వినియోగిస్తున్నామని.. వచ్చే మూడు నెలల్లో వీటిని వాణిజ్యపరంగా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామని కృష్ణా రెడ్డి చెప్పారు. ఇక.. భారత అవసరాలకు తగ్గట్టుగా ఈ జాయింట్ వెంచర్ ప్రత్యేకంగా టెక్నాలజీ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేయనుందని అనలాగ్ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ వెల్లడించారు.

**ఈవీ కార్ల తయారీలోకి మేఘా..**

అంతర్జాతీయ భాగస్వామితో కలిసి ఎలక్ట్రిక్ కార్ల తయారీ అవకాశాలను ఎంఈఐఎల్ పరిశీలిస్తోందని కృష్ణా రెడ్డి తెలిపారు. గ్రూప్‌నకు చెందిన ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఇప్పటికే ఎలక్ట్రిక్ బస్సుల తయారీలో కీలకంగా ఉందని, అయితే ఈవీ కార్ల తయారీ మాత్రం బీవైడీతో కాదని ఆయన పేర్కొన్నారు. మూడు నెలల్లో దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అలాగే సెల్, బ్యాటరీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు వెల్లడించారు.

**ఫిజికల్ ఇంటెలిజెన్స్ అంటే?**

సాధారణంగా రోబోలు, యంత్రాలు.. ముందే రాసిన ప్రోగ్రామింగ్ ఆధారంగా పనిచేస్తాయి తప్ప వాటికి సొంతంగా ఆలోచించే సామర్థ్యం ఉండదు. ఉదాహరణకు.. ట్రాఫిక్‌సిగ్నల్స్‌నే తీసుకుంటే.. వాటిలో ఉండే టైమర్ల ప్రకారం 30 సెకన్లు లేదా 60 సెకన్లు ఇలా ఒక నిర్ణీత సమయంపాటు వెలుగుతాయి. అంతే తప్ప ఎటువైపు ట్రాఫిక్ ఎక్కువ ఉంది? ఎటువైపు వాహనాలను ఎక్కువసేపు వదలాలి? అని ఆలోచించి పనిచేయలేవు. అదే, ఫిజికల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంటే అది రోడ్డుపై ఉండే కెమెరాలు, సెన్సర్ల ద్వారా ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటుంది. అంబులెన్స్ వస్తున్నా.. ఒకవైపు ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోయినా.. అది క్షణాల్లో గమనించి, దానికి అనుగుణంగా అటువైపు గ్రీన్ సిగ్నల్ సమయాన్ని పెంచుతుంది. అలాగే.. ఎండాకాలంలో ఏదైనా ప్రాంతంలో లోడ్ ఎక్కువైతే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, పవర్ కట్ కావడం వంటి ఘటనలు జరుగుతాయి. అదే, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఉంటే.. గ్రిడ్ సిస్టమ్ ఏ ప్రాంతంలో కరెంటు వాడకం అసాధారణంగా పెరుగుతోందో గమనిస్తుంటుంది. ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ విఫలమయ్యే అవకాశం ఉంటే ముందే గమనించి అక్కడ లోడ్‌ను ఆటోమేటిగ్గా వేరే లైన్‌కి మారుస్తుంది. ఎక్కడైనా తీగలు తెగితే ఆ విషయాన్ని త్వరగా గుర్తిస్తుంది. ఇవేకాదు.. పరిశ్రమల్లో, వ్యవసాయంలో ఇలా పలు రంగాల్లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

# బాబ్లీ ప్రాజెక్టు నుండి 14 గేట్ల ఎత్తివేత..!

మొదటి పేజీ తరువాయి...

అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాలకు బాబ్లీ ప్రాజెక్టు నుండి 0.6 టీఎంసీల నీరు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేయగా, ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి సుధీర్గంగా నాలుగు నెలల పాటు అక్టోబర్ 28 వరకు బాబ్లీ ప్రాజెక్టు నుండి నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఈ సందర్భంగా బుధవారం బాబ్లీ ప్రాజెక్టు పై నిర్మించిన 14 గేట్లను సిడబ్ల్యుసి తెలంగాణ మహారాష్ట్ర రెండు రాష్ట్రాల అధికారుల సమీక్షంలో ఎత్తివేయగా 0.6 టిఎంసి నీటినీ ఉదయం నుండి సుదీర్ఘంగా గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేశారు. దీనితో గత సంవత్సరం సమృద్ధిగా వర్షాలు ఉండడంతో బాబ్లీ ప్రాజెక్ట్ నిండుకుండల ఉండేది, ప్రస్తుతం మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతంలో వర్షాలు లేకపోవడంతో బాబ్లీ ప్రాజెక్టులో 2 టీఎంసీల మీరు ఉండగా, ప్రస్తుతం 0.2 10 శాతం నీరు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నీరు లేకపోవడంతో తక్కువ సంఖ్యలో వరద నీరు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ శరీరం సాగర్ ప్రాజెక్టుకు సుధీర్గంగా నాలుగు నెలలపాటు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు వదలడంతో నీటి విడుదల ఉంటుందని అదేవిధంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని కూడా గోదావరిలో నీటి మట్టం తక్కువ ఉండడంతో ఈపాటికి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో అనుకున్నంత నీరు లేకపోవడంతో ఇప్పటికే వేలవేలబోతున్న ఎస్సారెస్పీ ప్రాజెక్ట్, ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీటి నిలువ వివరాలు, 1091 కెపాసిటీ, 332.53 ఎ/80.5 టిఎంసి ప్రస్తుత నీటి నిల్వ, 1064. 30 ft కెపాసిటీ, 15.14.9 టిఎంసి చివరి సంవత్సరం 1064 ft,15.881 డీఎంసీ నీరు ఉండేది, కానీ ఇప్పుడు అనుకున్న స్థాయిలో కంటే నీటి నిలువ తక్కువ ఉండడంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో కొంతమేరకు గోదావరి నదిగుండా ప్రాజెక్టులోని నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయని ఎస్సారెస్పీ అధికారులు అంచనా వేస్తున్నారు. బుధవారం తెలంగాణ మహారాష్ట్ర సిడబ్ల్యుసి అధికారులు బాబ్లీ ప్రాజెక్టు వద్ద చేరుకొని ఉదయం 14 గేట్లను ఎత్తివేయడం జరిగింది దీనితో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు భాగంగా హెచ్చరికలు జారీ చేశారు. బాబ్లీ ప్రాజెక్ట్ ఎత్తివేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని మొదటగా బాసర నుండి గోదావరిలో నీరు చేరి క్రమక్రమంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చేరుకోవడంతో ప్రాజెక్టు అధికారులు, ఈ నేపథ్యంలో గోదావరి నది తీరాన ఉన్న పరివాహక ప్రాంతాల వారితో పాటు గొర్రెల కాపరి మరియు మత్స్యకారులు బుధవారం నదిలో నది ఒడ్డున ఉండకూడదని మొదటి ప్రమాద హెచ్చరికలు ఇప్పటికే జారీ చేశారు. ఈ సందర్భంగా గత సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడంతో బాబ్లీ ప్రాజెక్ట్ ఎగువ భాగమున భలేగాం, అంధూర, విష్ణుపురి, జైక్వాడ్, లాంటి 12 ప్రాజెక్టులలో నీరు లేకపోవడంతో వెలవెలబోయిన ప్రాజెక్టులు, ఈసారి వరుణుడు కరుణించకపోవడంతో ముఖం చాట్ చేయడంతో పాటు మృగశిర్ష కార్తి ముగిసి జూన్ మాసం వచ్చిన జాడ లేని వాన వాగులు వంకలు పొంగిపొర్లు ఉపనదులు మంజీరా లాంటి కొన్ని నదుల ద్వారా గోదావరి నదికి నీరు చేరుకుంటేనే జలషాలు జలకళలాడుతాయి, గత సంవత్సరం గోదావరి నదిలో 100 ఫీట్ల నీటి ఉండేది ప్రస్తుతం నీటి నిలువ తక్కువ ఉండడంతో ఎస్సారెస్పీ జలశయానికి క్రమక్రమంగా మెల్లగా నీరు చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాబ్లీ 14 గేట్ల ఎత్తివేత కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారు. సెంట్రల్ వాటర్ కమిషన్ హైదరాబాద్, ఎన్ చరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆకుల సాయి ప్రణీత్ జూనియర్ ఇంజనీర్, శ్యాం ప్రసాద్ బత్తిని జూనియర్ ఇంజనీర్, అదేవిధంగా వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ మహారాష్ట్ర నాందేడ్ డివిజన్ అధికారులు, సిఆర్ బన్సోడీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి ఓ పాతేదర్, సబ్ డివిజన్ ఆఫీసర్, డి గవై, జూనియర్ ఇంజనీర్. తెలంగాణ రాష్ట్ర శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు, కొత్త రవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎన్ శ్యాం కుమార్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వినాయక్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబ్లీ బంజారా బచావో సమితి అధ్యక్షులు గంగాధర్ మిసలే తో పాటు గ్రామస్తులు పోలీసు సిబ్బంది జలశయం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బాణాపురంలో రూ.1.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఉపముఖ్యమంత్రికి బ్రహ్మారథం పట్టిన ముదిగొండ మండలం గ్రామస్తులు

## పూలవర్షం, మంగళహారతులు, గజమాలతో ఘనస్వాగతం



మధిర జులై 01(ప్రజా కలం న్యూస్ )

ముదిగొండ మండల పరిధిలోని బుధవారంబాణాపురం, వల్లభి గ్రామాలలో గురువారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాణాపురం గ్రామంలో రూ. కోటి 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

రూ. 1.30 కోట్లతో పనుల వివరాలు:

బాణాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 1 కోటి అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రహదారుల పనులకు ఉపముఖ్యమంత్రి భూమిపూజ చేశారు.

బాణాపురం నుంచి పెదమండవ ఆర్ & బి రోడ్డు వరకు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న 1000 వీవీజ పైప్ కల్వర్ట్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

**అడుగడుగునా బ్రహ్మారథం.. జననీరాజనం!**

ఉపముఖ్యమంత్రి హోదాలో తమ గ్రామానికి విచ్చేసిన భట్టి విక్రమార్కకు వల్లభి, బాణాపురం గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటిస్తున్న క్రమంలో స్థానిక మహిళలు, అడుగడుగునా మంగళహారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ తిలకం దిద్దారు. మరికొందరు బాణాసంచా కాలుస్తూ పండుగ వాతావరణాన్ని తలపించేలా చేశారు.

గ్రామస్తులు, స్థానిక నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి డిప్యూటీ సీఎంకు భారీ గజమాలను వేసి ఘనంగా సన్మానించారు. పనుల శంకుస్థాపన నిమిత్తం గ్రామ వీధుల్లో నడుచుకుంటూ వెళ్తున్న ఉపముఖ్యమంత్రి వెంట ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళ్ళ అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో 'కారు' తుక్కు తుక్కే

మొదటి పేజీ తరువాయి...

ధరణి, భూభారతి పోర్టల్లలో వెలుగులోకి వచ్చిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్ తెలిపారు. ఈ అంశంపై బుధవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్‌పై కొనసాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్ పురోగతిపై కొన్ని ఆందోళనకర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ధరణి పోర్టల్ సిస్టమ్ నిర్మాణంలో సహజసిద్ధమైన భద్రతా లోపాలు ఉన్నాయని, వాటిని కొన్ని అక్రమ శక్తులు దుర్వినియోగం చేసి.. కొన్ని మాడ్యూళ్ల ద్వారా అనధికారిక ఎంట్రీలు చేసినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. అలాగే 'నేషనల్ ఇన్‌ఫర్మేటిక్స్ సెంటర్' (ఎన్ఐసీ) రూపొందించిన భూభారతి పోర్టల్ కూడా ధరణి ఆధారిత సాంకేతిక నిర్మాణాన్ని అనుసరించడంతో అదే తరహా లోపాలకు గురయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌కు మాడ్యూల్స్ రూపొందించిన వ్యక్తులే దీనివెనుక ఉన్నట్లుగా ప్రభుత్వం అనుమానిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో బాధ్యుల గుర్తింపు, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని లోకేశ్‌కుమార్ వెల్లడించారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు ఎన్ఐసీ పూర్తిగా, కొత్తగా అత్యున్నత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సరికొత్త సిస్టమ్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేయాలని సూచించినట్లు వివరించారు. ఈ కమిటీ 15 రోజుల్లోగా ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించనుందని, ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. భూముల రికార్డుల భద్రత, సమగ్రత, పారదర్శకత విషయంలో ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు జారీ

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు రీ-అప్లై చేసేవారు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు జూలై 5వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. జూలై 5వ తేదీలోపు అందిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో జరగనున్న మూడో కమిటీ సమావేశంలో ఆమోదించి, 2026-28 సంవత్సరాల కాలానికి నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే, 2022-24 సంవత్సరాలకు జారీ చేసిన అక్రిడేషన్ కార్డుల గడువును 2026 జూలై 22 వరకు పొడిగిస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అక్రిడేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో కొందరు వ్యక్తులు తప్పుడు సమాచారం, ఫేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇకపై ఎవరైనా దుష్ప్రచారం లేదా అసత్య వార్తల ప్రచారానికి పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీపీఆర్వో వంగరి శ్రీధర్ హెచ్చరించారు.

# నితిన్ నబీన్ పర్యటన అట్టర్ ఫ్లాప్

మొదటి పేజీ తరువాయి...

బీజేపీ.. ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగట?(్రసను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే.. కొత్తగా వీబీ జీరామ్‌జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాగా, యాదగిరిగుట్టను గొప్పగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, ఆ నేపథ్యంలోనే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కొందరు వ్యక్తులు, నిష్ణాతులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారని తెలిపారు. దాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడి దగ్గర ప్రాంతాలు ఉండవని, టీడీటీ పాలకమండలిలో తెలంగాణ వ్యక్తులు లేరా? అని ప్రశ్నించారు. మండలి నియామకంలో తనను సంప్రదించలేదంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తానని, ఈ అంశంపై తాను రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడానని, సీఎంతోనూ మాట్లాడతానన్నారు. అక్కడి అవసరాల దృష్ట్యా కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని, అన్నింట్లో అందర్నీ భాగస్వాములను చేయలేమని చెప్పారు.

# విజయ్ సర్కార్‌పై కుట్ర

మొదటి పేజీ తరువాయి...

ఓ ప్రధాన పార్టీకి చెందిన ప్రముఖుల సూచనల ప్రకారం తాను నేరుగా కలుసుకోవాలనుకుంటున్నానని తెలిపారు. ఆ సమయంలో తాను బిజీగా ఉన్నానంటూ ఇళయరాజ్ ఫోన్ కట్ చేశారు. తిరునావుక్కరసు మళ్లీ ఆయన్ని ఫోన్‌లో సంప్రదించి అసెంబ్లీలో స్పీకర్‌కు వ్యతిరేకంగా ఓ తీర్మానం చేయబోతున్నారని, ఆ తీర్మానానికి జరిగే ఓటింగ్‌లో టీవీకేకు వ్యతిరేకంగా ఓటేయాలని, అలా చేస్తే రూ. 35 కోట్ల దాకా చెల్లిస్తామని తెలిపాడు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే ప్రసక్తే లేదని ఇళయరాజా ఫోన్ పెట్టేశారు. ఆ తర్వాత తిరునావుక్కరసు మళ్లీమళ్లీ ఫోన్ చేసి తన సంభాషణను బయటపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని పదే పదే బెదిరించాడు.

**ఎమ్మెల్యేల కొనుగోలుకు విజయ్ బేరసారాలు!**

**తమిళనాడు గవర్నర్‌కు డీఎంకే ఫిర్యాదు**

తన ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి ఇతర పార్టీల ఎమ్మెల్యేల కొనుగోలుకు బేరసారాలు జరుపుతున్న టీవీకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌పై చర్యలు తీసుకోవాలని గవర్నర్ అర్లేకర్‌కు డీఎంకే పార్టీ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్ఎస్ భారతి బుధవారం గవర్నర్‌కు లేఖ రాశారు. ఎండీఎంకే తరఫున కడయనల్లూరు, సీర్గాళి నియోజకవర్గాలలో డీఎంకే చిహ్నం ఉదయించే సూర్యుడి గుర్తుపై పోటీ చేసి గెలిచిన టీఎం రాజేంద్రన్, సెంథిల్ సెల్వన్ తో రాజీనామా చేయించేందుకు విజయ్ ప్రయత్నించారని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని తమ కూటమి నుంచి వైదొలగిన ఎండీఎంకే నేత వైగో విలేకరుల సమావేశంలోనే ప్రకటించారని తెలిపారు. తమ పార్టీకి చెందిన ఇద్దరు శాసనసభ్యులు రాజీనామా చేస్తే, ఉప ఎన్నికల్లో ఆ ఇద్దరినీ గెలిపించేందుకు తానే ప్రచారం చేస్తానని విజయ్ హామీ ఇచ్చారని వైగో ఇటీవల విలేకరుల సమావేశంలో వెల్లడించారని గుర్తు చేశారు. అలా బేరసారాలు జరిపే అన్నాడీఎంకేకు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించారని ఆరోపించారు. తన ప్రభుత్వానికి సరిపడా మెజారిటీ లేకపోవడంతో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనేసి గండం నుంచి బయటపడవచ్చనే తలంపుతోనే విజయ్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి, తగిన చర్యలు చేపట్టాలని గవర్నర్‌ను డిమాండ్ చేశారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు అడుగులు వేయాలి



మొదటి పేజీ తరువాయి...

యూరియా బుకింగ్ యాప్‌ను తొలిసారిగా పెద్దపల్లి జిల్లాలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయగా, ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా ఇదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు గుర్తించాలని సూచించారు. రైతులు వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగులో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం తక్కువ ధరకు మొక్కలు అందజేస్తోందని, నాలుగేళ్ల తర్వాత ఎకరాకు సుమారు రూ. 3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆ నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు.

**ఆయిల్‌పామ్ సాగుతో రైతుల ఆదాయం రెట్టింపు**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ఆయిల్‌పామ్ సాగుతో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని, శివపల్లి గ్రామంలో ఒకేసారి 120 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. దీనిని చూసి మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు ఆకర్షితులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతోందని, శ్రీరాంపూర్ మండలంలో కొత్త ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అవుతోందన్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ ధర టన్నుకు రూ. 23 వేల వరకు పెరగడంతో రైతులకు మరింత ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, ఒంటరి మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపడితే మొక్కల నాటకం, డ్రిప్ ఏర్పాటు వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అవసరమైతే బోర్లు, విద్యుత్ కనెక్షన్లు కూడా కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో మరో 50 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తే కొత్త రహదారి మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, శ్రీరాంపూర్ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఎండీ. శ్యామ్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన కొత్తపేట ప్రజల చిరకాల కల కోరిక

### – కొత్తపేట నుండి రుద్రంగి మీదుగా వేములవాడ వరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి, జూలై 01, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం కొత్తపేట గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్తపేట--వేములవాడ నూతన బస్ సర్వీస్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ప్రారంభమైంది. ఈ బస్ సర్వీస్‌తో విద్యార్థులకు విద్యాసంస్థలకు చేరుకోవడం మరింత సులభం కానుండగా, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు, భక్తులు ఇకపై రవాణా ఇబ్బందులు లేకుండా మెరుగైన రవాణా సౌకర్యం కలిగింది. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే విప్ ఆది శ్రీనివాస్ తన లక్ష్యమని మరోసారి కార్యాచరణతో నిరూపించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఆయన తీసుకుంటున్న ప్రతి నిర్ణయం అభివృద్ధి దిశగా మరో ముందడుగుగా నిలుస్తోంది. కాగా నూతన బస్సు సర్వీసు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కొత్తపేట ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కస్తూర్బా పాఠశాలల మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల ప్రతినిధి జులై 1 (ప్రజా కలం)



జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చేపడుతున్న మరమ్మత్తు (సివిల్) పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కస్తూర్బా పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తు పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 7 కస్తూర్బా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేసి, పాఠశాలల్లో మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, జిల్లా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



పెద్దపల్లి,జులై 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో బుధవారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దప్పు చప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఆలయంలో బోనాలను పోచమ్మ దేవతకు నైవేద్యంగా సమర్పించారు. పిల్లా పాపలతో ఊరి ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. వేడుకల్లో మున్నూరు కాపు సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## జనగణనలో పాల్గొన్న సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

### - జిల్లా పరిపాల అధికారికి టీఎస్ యుటిఎఫ్ వినతి

జగిత్యాల్ ప్రతినిధి జులై 1 (ప్రజాకలం) జనగణన 2027 లో పాల్గొన్న సూపర్వైజర్ లకు, ఎన్యూమరేటర్ లకు రెమ్యూనరేషన్ వెంటనే మంజూరు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత కు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మే, జూన్ మాసంలో పనిచేసిన జనగణనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా పరిపాల అధికారికి వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవేల శ్యాంసుందర్,అంబటి భూమేశ్వర్, కోశాధికారి ఒజ్జ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరి జయంత్ కుమారులు పాల్గొన్నారు.



# మహిళపై లైంగిక దాడి

## బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడికి 3 ఏళ్ల జైలు శిక్ష

జగిత్యాల ప్రతినిధి జులై 1(ప్రజా కలం)

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో 2021లో నమోదైన మహిళపై లైంగిక దాడి, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జగిత్యాల 1వ అదనపు జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి జి. సునీత రవీంద్రారెడ్డి తీర్పు వెలువరించారు. అలాగే బాధితురాలికి రూ.4 లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. కరీంనగర్‌కు చెందిన షేక్ ముజీబ్ అహ్మద్ (50) బాధితురాలితో పరిచయం పెంచుకుని వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేసినట్లు, ఆమెపై లైంగిక దాడికి పాల్పడడంతో పాటు డబ్బు, బంగారు నగలు తీసుకున్నట్లు విచారణలో తేలింది. అనంతరం బాధితురాలి వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కోరుట్ల పోలీసులు కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను సేకరించి చార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. దీంతో విచారణలో నేరం రుజువుకావడంతో నిందితుడికి శిక్ష విధించారు. ఈ కేసులో అప్పటి ఇన్స్పెక్టర్ కె. రాజశేఖర్ రాజు దర్యాప్తు అధికారిగా సమర్థవంతంగా విచారణ నిర్వహించగా, ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల సర్వయ్య వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ, మహిళలపై మోసం, లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు బాధితులు భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి





### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 1(ప్రజా కలం)ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోరుట్ల పట్టణ కేంద్రంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ హకీమ్, సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

జగిత్యాల ప్రతినిధి జులై 1 (ప్రజాకలం)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు.బుధవారం సారంగాపూర్ మండలం పెంబట్ల, బీర్పూర్ మండలం కండ్లపెల్లి గ్రామాల్లో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని, ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత



గడువులోగా స్వీకరించి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూసర్వే-రీ సర్వే కార్యక్రమంలో భాగంగా బీర్పూర్ మండలంలోని నేదునూరు గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను పరిశీలించారు. గ్రామ సభల ద్వారా భూసర్వే, రీ-సర్వే పనులను వేగవంతం చేసి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ

### - ఐజేయు కృషితో కలెక్టర్ సర్క్యులర్ జారీ

### - జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చీటి శ్రీనివాసరావు



జగిత్యాల ప్రతినిధి జులై 1 (ప్రజాకలం)

జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ లభించేలా చర్యలు తీసుకోవడంలో టీయుడబ్ల్యూజే-ఐజేయు కీలక పాత్ర పోషించిందని జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో ఉన్న టీయుడబ్ల్యూజే-ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కార్యవర్గంతో కలిసి జిల్లాలోని సుమారు 550 మంది సభ్యుల్లో చిన్నారులు ఉన్న కుటుంబాలకు ఫీజు రాయితీ కల్పించాలని ప్రైవేటు విద్యాసంస్థల ను సంప్రదించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, మానవతా దృక్పథంతో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని సర్క్యులర్ జారీ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు టీయుడబ్ల్యూజే-ఐజేయు జిల్లా కార్యవర్గం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చించి అర్హులైన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఈ రాయితీ అందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కొందరు వ్యక్తులు ప్రస్తుత కార్యవర్గం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్యశాఖ అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. త్వరలో జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. యూనియన్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటికే 85 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన సభ్యులు తమ వివరాలను జిల్లా బాధ్యులకు అందజేసి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణాచారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యుడు సంబు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గో టు విలేజ్ 40 డేస్ కార్యక్రమం



ఎండపల్లి జూలై 01 : ( ప్రజా కలం ప్రతినిధి )పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ 40 డేస్ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండలం అధ్యక్షులు చెన్న కుమార స్వామి మాదిగ ఆధ్వర్యం లో ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, మాట్లాడుతూ పద్మ శ్రీ మంద కృష్ణన్న ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం గ్రామాల లో ఉన్న మాదిగ బిడ్డలందర్నీ చది వించాలని 30 సంవత్సరాల నుండి వర్గీకరణ కోసం అహర్నిశలు కష్టపడి వర్గీకరణ సాధించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కోరు కున్న కల నెరవేరాలంటే చదువు ఒక్కటే మనకు ముఖ్యమని అన్నారు. మాది గల ఫలాలు అందాలంటే ప్రతి మాదిగ బిడ్డ చదువు కోవాలని కోరారు. అలాగే జులై 7 వ తేదీన ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి పల్లెలోను ప్రతి మాదిగ పేటలోను ఘనంగా నిర్వ హించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపా ధ్యక్షులు బోనగిరి కిషన్ మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షులు అర్రెలి అనిల్, వార్డు మెంబెర్ చెన్న అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగంపల్లి చిన్నయ్య, సాగర్, వేణు గోపాల్, భూమయ్య, గౌరయ్య, లింగయ్య, రాజయ్య, వేణు సాయి జస్వంత్, వినోద్, శంకరయ్య, అఖిలేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దె బకాయిల కోసం కోర్టు భవనానికి తాళం

పెద్దపల్లి,జులై 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) చట్టానికి ఎవరూ అతీతులు కాదు.. ఆ చట్టాన్ని అమలు చేసే న్యాయస్థానానికి సైతం అద్దె కట్టకపోతే సమస్య తప్పదని ఓ భవన యజమాని నిరూపించారు.న్యాయం కోసం



ప్రజలు ఆశ్రయించే జ్యుడీషియల్ కోర్టు భవనానికే,అద్దె బకాయిల కోసం యజమాని తాళం వేయడం ఇప్పుడు ఓదెలలో చర్చనీయాంశమైంది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో 2025 ఏప్రిల్ 19న తన భవనంలో కోర్టు కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఒక్క నెల అద్దె కూడా అందలేదని యజమాని మూంజాల మధు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బిల్లుల మంజూరు ప్రక్రియలో ఉందని కోర్టు అధికారులు చెబుతున్న హామీలు కార్యరూపం దాల్చకపోవడంతో, అద్దెతో పాటు విద్యుత్ బిల్లుల భారం కూడా యజమానిపైనే పడుతోంది. ఇప్పటికే హైకోర్టు మరియు జిల్లా కోర్టు అధికారులకు విన్నవించినా,గతంలో అధికారుల బుజ్జగింపులతో తాళాలు తొలగించినా ఫలితం లేకపోయింది.సమస్య పరిష్కారం కాకపోవడంతో విసిగిపోయిన మధు, బుధవారం మరోసారి కోర్టు భవనానికి తాళం వేసి తన నిరసనను వ్యక్తం చేశారు. తనకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి,భవనాన్ని ఖాళీ చేయాలని ఆయన చేస్తున్న ఈ వినూత్న నిరసన ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

### - జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి జూలై 1 (ప్రజా కలం) జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జూలై 1 నుంచి జూలై 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్–1861 అమలులో



ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ విషయంలో ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో భక్తులపై తేనెటీగల దాడి

### - 6 నెలల పసికందుతో సహా 20 మందికి గాయాలు



పెద్దపల్లి,జులై 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఓదెల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.దర్శనం కోసం వచ్చిన భక్తులపై ఒక్కసారిగా తేనెటీగల గుంపు విరుచుకుపడటంతో ఆలయ ప్రాంగణం క్షణాల్లోనే భయానకంగా మారింది.ఎటు చూసినా భక్తుల అరుపులు,పరుగులతో ఆలయ పరిసరాలు గందరగోళంగా మారాయి.కరీంనగర్ నుంచి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులతో పాటు అక్కడే ఉన్న పలువురిపై తేనెటీగలు ఒకేసారి దాడి చేశాయి.ఈ ఘటనలో ఆరు నెలల పసికందుతో సహా సుమారు 20 మంది వరకు గాయపడినట్లు సమాచారం.చిన్నారిపై కూడా తేనెటీగలు దాడి చేయడం అక్కడున్న వారిని తీవ్ర ఆందోళనకు గురిచేసింది.సమాచారం అందుకున్న108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ నరేష్, పైలట్ రాజేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి,క్షతగాత్రులను కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు బాధితులకు చికిత్స అందిస్తున్నారు.తేనెటీగల దాడికి కారణాలపై ఆలయ అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనతో దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఆలయ పరిసరాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు అధికారులను కోరుతున్నారు.

ప్రజా కలం
గురువారం, జూలై 2, 2026

## వ్యవసాయ సంక్షోభం తప్పదా

పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల సంభవించే ఎల్ నినో ప్రస్తుత వాతావరణాన్ని పూర్తిగా శాసిస్తోంది. వర్షాల కొరత నేరుగా ఖరీఫ్ సీజన్‌పై దెబ్బకొట్టబోతోంది. తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మిరప, వేరుశనగ సాగు చేసే రైతులు ఇప్పటికే విత్తనాలు వేయడానికి వెనుకంజ వేస్తున్నారు. కాలవర్షాలు కురవకపోతే పంట దిగుబడి గణనీయంగా పడిపోయి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నభిన్నమవుతుంది. దీని ప్రభావం మార్కెట్లపై పడి పప్పుధాన్యాలు, కూరగాయలు, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం ఉంది. పాలకులకు ఇది కేవలం వాతావరణ సమస్యే కాదు, ఆర్థిక సంక్షోభానికి దారితీసే ముప్పు కూడా. జూలై, ఆగస్టు నెలల్లో కూడా ఎల్ నినో ప్రభావం తీవ్రంగానే ఉండబోతోంది. కాబట్టి, అందుబాటులో ఉన్న కొద్దిపాటి జలవనరులను అత్యంత జాగ్రత్తగా మేనేజ్ చేయడం ఒక్కటే ప్రస్తుతానికి ఉన్న మార్గం.గత ఏడాది పడాల్సిన వర్షాలు ముందే కురిసి, శ్రీశైలానికి వరుసగా మూడు, నాలుగు నెలల పాటు రికార్డు స్థాయిలో ఇన్‌ఫ్లో తెచ్చిపెట్టాయి. కానీ ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. నైరుతి రుతుపవనాల గమనం మందగించడంతో దేశంలోని సగానికి పైగా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోంది. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, ఈ సీజన్‌లో దేశవ్యాప్త సగటు వర్షపాతం లోటు భారీగా ఉండే ప్రమాదం ఉంది. ఇది దేశ ఆహార భద్రతపై నేరుగా ప్రభావం చూపనుంది.దక్షిణ భారతదేశంలో ఎల్ నినో ప్రభావం అత్యంత స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా జూన్ నాటికి నిండాల్సిన కర్ణాటక, కేరళ, తమిళనాడులోని ప్రధాన జలాశయాలు ఈసారి వెలవెలబోతున్నాయి. కావేరి, కృష్ణా బేసిన్లలో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. దక్షిణాదిలోని ప్రధాన నగరాల్లో ఇప్పటికే తాగునీటి ఎద్దడి సంకేతాలు కనిపిస్తుండగా, విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన జలవనరులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వర్షాలు సకాలంలో పడకపోతే అంతర్-రాష్ట్ర జల వివాదాలు మళ్లీ రాజుకునే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు జీవనాడి అయిన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి భారీగా వరద వస్తేనే ఈ డ్యామ్‌లు నిండుతాయి. అయితే ఎల్ నినో కారణంగా కృష్ణా నది ఎగువ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు మొహం చాటేశాయి. గత ఏడాది తరహాలో ఈసారి జలాశయాలు నిండుతాయా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గోదావరి బేసిన్‌లోనూ ఇదే పరిస్థితి ఉండటంతో.. అటు రాయలసీమకు తాగునీరు, ఇటు కోస్తా, తెలంగాణ జిల్లాలకు సాగునీరు అందించడం ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారనుంది.ఎల్ నినో ప్రభావం కారణంగా దేశంలో సాధారణం కంటే తక్కువగా వర్షాలు కురిసే 315 జిల్లాలను కేంద్ర వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ జిల్లాలు కలిగిన ఆయా రాష్ట్రాలు తమ అత్యవసర ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించింది. ఈ 315 జిల్లాల్లో 25 శాతం కంటే తక్కువ సాగునీటి వసతి కలిగిన 111 జిల్లాలను అత్యంత ప్రమాదకమైన కేటగిరీగా గుర్తించారు. 25 నుంచి 50 శాతంలోపు సాగునీటి వసతి ఉన్న మరో 76 జిల్లాలను మధ్యస్థ ప్రమాదకర కేటగిరీలో చేర్చగా, 50 శాతం కంటే ఎక్కువ సాగునీటి సౌకర్యం ఉన్న 128 జిల్లాలను సాపేక్షంగా తక్కువ ముప్పు ఉన్న ప్రాంతాలుగా పరిగణించారు.అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జిల్లాలు ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో కేంద్రీకృతమై ఉన్నాయి. మిగిలిన జిల్లాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. బలహీనమైన రుతుపవనాల ప్రభావాన్ని తట్టుకునేందుకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగువైపు రైతులను ప్రోత్సహించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. పంటల వైవిధ్యం, తేమ సంరక్షణ, సమర్థవంతమైన నీటి యాజమాన్యం వంటి వ్యూహాలను అనుసరించాలని తెలిపింది.చెరువుల మరమ్మతులు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ, కాలువల్లో పూడికతీత, నీటి సంరక్షణ నిర్మాణాల విస్తరణ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. మరోవైపు 2026 ద్వితీయార్థంలో ఎల్ నినో తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి వాతావరణ సంస్థ హెచ్చరించింది. 'సౌత్ ఏషియన్ క్లైమేట్ అవుట్ లుక్ ఫోరం' అంచనాల ప్రకారం భారతదేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతంలో కేవలం 90 శాతం మాత్రమే కురిసే అవకాశం ఉంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి కారణంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎల్ నినో వల్ల అనావృష్టి ఏర్పడి ఆహార ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## డీఎస్పీ .పురుషోత్తంరెడ్డి : డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




గొల్లపల్లి జూలై 01 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం కేంద్రంలోనీ స్థానిక మోడల్ స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన "మాదక ద్రవ్యాల నిర్మూలన – అవగాహన సదస్సు నిర్వహించారు.లీడ్ ఇండియా ఫౌండేషన్, షీ టీం, మహిళా సాధికారత, సఖీ సంస్థల అధికారులు సైతం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ యువత, విద్యార్థులు క్షణికానందం కోసం మాదకద్రవ్యాల (డ్రగ్స్) వైపు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.కేవలం సరదా కోసం మొదలయ్యే చిన్న అలవాటు, ఆ తర్వాత ప్రాణాలు తీసే డ్రగ్స్ వ్యసనంగా ఎలా మారుతుందో వివరించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలు , వినియోగంపై చట్టం చాలా కఠినంగా ఉంటుందని, ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేస్తే బెయిల్ రావడం కూడా కష్టతరమవుతుందని, దీనివల్ల జీవితాంతం జైలు పాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒక్కసారి పోలీస్ కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు కావడమే కాకుండా, పాస్‌పోర్ట్, వీసాలు రాక విదేశాలకు వెళ్లే అవకాశాలు కూడా శాశ్వతంగా కోల్పోతారని విద్యార్థులను అప్రమత్తం చేశారు.మీ చుట్టుపక్కల విద్యాసంస్థల పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ మత్తు పదార్థాలు, గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 1098 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్న విషయాన్ని గుర్తుంచుకుని, విద్యార్థులు చదువుపైనే ఏకాగ్రత పెట్టాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ తాము లయన్స్ క్లబ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సమాజ మార్పు కోసం చేపట్టిన మొదటి కార్యక్రమాన్ని, రేపటి భారత భాగ్యవిధాతలైన మోడల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నా విద్యార్థులు జీవితంలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల రక్షణ కోసం ఆయన తిరస్కరించండి, సమాచారం,కాపాడు " (3ఆర్ సూత్రం)అనే ప్రత్యేక విధానాన్ని వివరించారు. ఎవరైనా తప్పుడు అలవాట్లను ప్రోత్సహిస్తే మొహమాటం లేకుండా లేదు అని తిరస్కరించాలని ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని, స్నేహితులను తప్పుడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడుకోవాలని హితవు పలికారు. "మత్తుకు బానిస కాకండి – జీవితాన్ని గెలవండి" అని ఆయన విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం ఏ విధంగా దెబ్బతింటుందో శాస్త్రీయంగా వివరించారు. విద్యార్థులతో "మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం" అని డీఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, డి డబ్ల్యు ఓ భాస్కర్,ధర్మపురి సీఐ ఏ. రామ్ నరసింహారెడ్డి,గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, ప్రోగ్రామింగ్ చైర్మన్ చాడా సత్తయ్య, డీసీజేహెచ్ లయన్ ముసుకు కరుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి, వైద్యాధికారి శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయూలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యే విజయానికి సోపానం

### – గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

### – గాయత్రీ విద్యానికేతన్‌లో ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రదానం

పెద్దపల్లి,జూలై 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

క్రమశిక్షణతో కూడిన విద్యే విజయానికి సోపానం అని గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు.గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సర వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ బుధవారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డు-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్ సుమన్,అసిస్టెంట్ మేనేజర్ వినయ్,లీగల్ అడ్వైజర్ రవీందర్ ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు,మెమోంటోలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ని శాలువాతో



సత్కరించగా,ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం వారి కృషి,క్రమశిక్షణ,పట్టుదల మరియు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజని దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భర్తను చంపిన భార్య



పెద్దపల్లి,జూలై 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని హనుమాన్ నగర్‌లో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది.గద్దల శ్రీనివాస్ (45)అనే వ్యక్తి తన భార్య పుష్పలత చేతిలోనే దారుణ హత్యకు గురయ్యాడు.పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..భార్యాభర్తలైన శ్రీనివాస్,పుష్పలతల మధ్య గత కొంతకాలంగా ఆర్థికపరమైన గొడవలు జరుగుతున్నాయి. శ్రీనివాస్ ప్రతిరోజూ మద్యం సేవించి వచ్చి తనను తీవ్రంగా హింసించేవాడని,ఆ వేధింపులను భరించలేకే చివరకు ఈ ఘోరానికి ఒడిగట్టాల్సి వచ్చిందని భార్య పుష్పలత ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది.ఘటనా స్థలంలో శ్రీనివాస్ రక్తపు మడుగులో పడి ఉండగా,సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.మృతుడి తల్లి గద్దల కళావతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం



పెద్దపల్లి,జూలై 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా కరీంనగర్,పెద్దపల్లి మీదుగా ప్రయాణిస్తున్న మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పూలమాలలు,శాలువాలు, బొకేలతో హరీష్‌రావును సత్కరించి తమ అభిమానాన్ని చాటుకోగా,దాసరి మనోహర్ రెడ్డి హాజరైన ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులను ఆయనకు పరిచయం చేశారు.సుమారు గంట పాటు బస్టాండ్ చౌరస్తా వద్దే గడిపిన హరీష్‌రావు,అక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తూ,వారితో కలిసి ఫోటోలు దిగుతూ ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు,యువజన,మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల బతుకుల్లో మార్పు శూన్యం

### - సీపీఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్

### - ఇందిరమ్మ ఇళ్ల కోసం కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆందోళన



పెద్దపల్లి,జూలై 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వాలు మారుతున్నాయి,పాలకులు మారుతున్నారు కానీ, పేదల గుడిసె బతుకులు మాత్రం మారడం లేదు అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షత వహించగా,కలవేన శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు,ఇండ్లు ఇస్తామని ఊరిస్తూనే, మరోవైపు నిలువ నీడ లేక గుడిసెలు వేసుకున్న పేదలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేసి,వాటిని తొలగించడం దుర్మార్గమని,దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు.అనంతరం జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలం పూర్తయినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కలెక్టరేట్ల ముట్టడిలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించామని,పేదల సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోశిక మోహన్,గౌతమ్ గోవర్ధన్, కనకరాజ్, కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య,కోడం స్వామి,లెనిన్,శేఖర్,ఎల్లయ్య,సాయి, తిరుమల,పెద్దపల్లి మండల,పట్టణ కార్యదర్శులు రమేష్,నవీన్,జిల్లా నాయకులు రేణిగుంట్ల ప్రీతం,మనోజ్ కుమార్,రాజయ్య,మోహన్, తోడుపునూరి రమేష్,కరీం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మల్లాపూర్, జూలై 1 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృతి దివస్ సందర్భంగా మల్లాపూర్ మోడల్ స్కూల్ ఒ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ ఎస్ఐ ఎ. అనిల్ మాట్లాడుతూ, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ లోన్ యాప్‌ల మోసాలు, ఓటీపీ వివరాలు అడిగే మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలను ఎవరికీ తెలియజేయవద్దని విద్యార్థులకు సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన పలు సూచనలు తెలుసుకున్నారు




# కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై..

## – బీఆర్ఎస్‌లో చేరిన వేములకుర్తి ఉప సర్పంచ్ బర్మ మల్లయ్య

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 1 (ప్రజా కలం) ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ ఉప సర్పంచ్ బర్మ మల్లయ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బర్మ మల్లయ్యతో పాటు ఇతర నాయకులకు పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విశ్వాసం, ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణను చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం



బీఆర్ఎస్ పార్టీ వేదికగా మరింత చురుకుగా పనిచేస్తామని పేర్కొన్నారు.వేములకుర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పై స్పందించాలి

**– వెల్గటూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్**

వెల్గటూర్, జూలై 01 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పై స్పందించాలి ఓటరు జాబిత లో నిర్వ హిస్తున్నటువంటి కార్యక్రమం ప్రజలకు ఇంటికి దరఖాస్తు ఫారమ్ పంపించడం



జరుగు తుంది ఈ దరఖాస్తు ఫారమ్ ఇంటి యజమనులను నింపి ఇవ్వాలని చెప్పడం జరిగింది కాని ఇందులో చాలా సందే హాలు ఉన్నాయాని ప్రజలు అనుమానం, ఇబ్బంది పడుతున్నారు ఈ కార్య క్రమం గాథం లో సమగ్ర కుటుంబం సర్వే లాగ ఇంటికి అధికారులు వచ్చి సరైన ఆధారాలు సేకరించి ప్రభుత్వ అధికారుల తో దరఖాస్తు ఫారమ్ నింపాలి లేదా ఓటరు జాబితలో ఓట్లు గల్లంతు అయ్యే అవకాశం ఉంది ఒకవేల ఇంటి యాజ మానులు నింపి ఇస్తే మళ్లి అధికారులు తప్పని సరిగా గ్రామల చుట్టూ తిరగవలసి వస్తుంది లేక గ్రామం లో అధికారుల ద్వారా ఒక డెమో అప్లికేషన్ ఫారమ్ నింపి ఇస్తున్నటువంటి దరఖాస్తు ఫారమ్ కు జతా చేయండి లేదా గ్రామం లో మన ఓటు మన హక్కు కార్యక్రమం నిర్వహించి అధికారలద్వార ఎస్ ఐ ఆర్ దరఖాస్తు ఫారమ్ నింపండి అప్పుడు ఎలాంటి పొర పాట్లు జరగవు ప్రజలకు అవగాహన వస్తుందని వెల్గటూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**– కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, మండల అధ్యక్షులు శ్రీనివాస్**



( వరంగల్/ పర్వతగిరి) జులై 01, ప్రజాకలం ప్రతినిధి

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పుల్లూరి దిలీప్ గౌడ్ అనారోగ్యంతో అభినయ్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తనని పరామర్శించి, పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వడ్లకొండ ఎల్లాగౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, సోమారం సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, జమాల్ పురం సర్పంచ్ జన్ను కనకయ్య, భాస్కర్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, పర్వతగిరి వార్డ్ నెంబర్ జనగం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల సంతోష్, బొట్ల కనకరాజు, పుల్లూరి సమ్మయ్య, బొట్ల వెంకన్న, కత్తుల శ్రీను, వెంకన్న, ఎస్.కె అక్బర్ బాషా, చల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత**

హనుమకొండ జులై 1 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని,ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



తెలిపారు.బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్న నూతన సీపీకి సాయుధ పోలీసులు నూతన కమిషనర్ కు వందనం సమర్పించారు.అనంతరం పోలీస్ కమిషనర్ ఛాంబర్ లో బదిలీ పై వెళ్తున్న పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నుండి నూతన పోలీస్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది నూతన పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు,నోట్‌బుక్‌లు సీపీకి అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత మాట్లాడుతూ ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయంతో ఉంటూ, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మా లంబాడల హక్కుల పోరాటమే నా లక్ష్యం

**ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా సమ్మయ్య నాయక్**



మల్హర్, జూలై 01 ప్రజాకలం ప్రతినిధి కొడంగల్ వేదికగా జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ సభ మరియు సంగారాభోగ్ కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్హర్ రావు మండలం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా సమ్మయ్య నాయక్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి జాతి హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తండాల సమగ్ర అభివృద్ధి, ఎస్టీ రిజర్వేషన్ల అమలు, మరియు లంబాడీల రాజకీయ భాగస్వామ్యం కోసం ఎజెండాను ప్రకటించారు. కొడంగల్ గడ్డ నుండి లంబాడీల గళాన్ని బలంగా వినిపించినట్లు ఆయన పేర్కొన్నారు.

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీలో ఘనంగా

# జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు




హనుమకొండ జూలై 1 ప్రజా కలం ప్రతినిధి

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు ప్రముఖ వైద్యుడు,భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి-వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ,డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ సేవలు ప్రతి వైద్యునికి ఆదర్శప్రాయమని,ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో వైద్యులు తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వైద్యులందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజారోగ్య పరిరక్షణలో వారి సేవలు మరింత విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ స్మారకార్థం ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, వైద్య రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించిందని తెలిపారు.రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ "అమ్మ మనకు జన్మనిస్తే, అనారోగ్య సమయంలో మన ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించేవారు వైద్యులు" అని పేర్కొంటూ,వైద్యుల నిస్వార్థ సేవలు సమాజానికి ఎంతో అమూల్యమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ల డే పురస్కరించుకుని హనుమకొండ డీఎం & హెచ్‌ఓ డా.ఎ.డి. రాంకుమార్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.పి.విజయచందర్ రెడ్డి జిల్లా పాలకవర్గ సభ్యులు డా. కె. సుధాకర్ రెడ్డి, డా.మాగంటి శేషుమాధవ్, ఆర్థోపెడిక్ సర్జన్ డా.పి.కాశీప్రసాద్ రావు, ఐఎంఏ అధ్యక్షులు డా. మన్మోహన్ రాజు,ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ మరియు వరంగల్ క్లబ్ కార్యదర్శి డా. పి. ప్రవీణ్,తానా అధ్యక్షులు డా. దిలీప్ కుమార్,వరంగల్ క్లబ్ కోశాధికారి డా.వి.సుధీర్ కుమార్,పిల్లల వైద్య నిపుణులు డా.బైరి లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ వైద్యులు డా.జె.కిషన్ రావు, డా.టి.మదన్ మోహన్ రావు,డా. మొహమ్మద్ తహార్ మసూదీలను జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి,రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. మాగంటి శేషుమాధవ్,డా.కె.సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది మరియు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి చేరికల జోరు!

**- ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీఆర్ఎస్, సీపీఎం ముఖ్య నేతలు**

**- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి**

పాలేరు జులై 01(ప్రజా కలం న్యూస్ )

పాలేరు మండల పరిధిలో బుధవారం కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీపీఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీఆర్ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు.

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు



ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజు, అరేంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి

**– అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి**

**– బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలి**

**– స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన అదనపు సిఇఓ.**



పాలేరు జులై 01( ప్రజా కలం న్యూస్)

అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ల, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు. బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## హెచ్‌సీయూలో నిరవధిక సమ్మెకు దిగిన కాంట్రాక్ట్ కార్మికులు

హైదరాబాద్ : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికులు మరోసారి ఉద్యమబాట పట్టారు. తమ దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని, కార్మిక హక్కులు కాలరాసేలా అలిక్వొటలని డిమాండ్ చేస్తూ వర్సిటీ పరిపాలనా విభాగం ఎదుట కార్మికులు నిరవధిక నిరసనను ప్రారంభించారు. హక్కులను కాలరాస్తున్న కొత్త కార్మిక చట్టాలు..కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాల వల్ల తాము తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయామని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టాల అమలుతో తమ ఉద్యోగ భద్రత కరువైందని, కార్యాలయంలో రక్షణలు బలహీనపడ్డాయని వారు ఆరోపిస్తున్నారు. దశాబ్దాలుగా తాము పోరాడి సాధించుకున్న ప్రాథమిక కార్మిక హక్కులను సైతం ఈ కొత్త చట్టాల సాకుతో అణిచివేస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు.కొత్త కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం..ఇటీవలే వర్సిటీకి వచ్చిన కొత్త కాంట్రాక్టర్ నియామకంతో పరిస్థితి మరింత జటిలంగా మారిందని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి..కొత్త కాంట్రాక్టర్ ఈ కార్మిక చట్టాల నిబంధనలను ఆసరాగా చేసుకుని, మాకున్న పాత ప్రయోజనాలను, ప్రయోజనాలను పూర్తిగా రద్దు చేశారు. దీనివల్ల పని ప్రదేశంలో పని ఒత్తిడి పెరగడమే కాకుండా, మా జీవనోపాధికి తీవ్ర ముప్పు వాటిల్లింది.'' అని ఒక కార్మిక ప్రతినిధి ఆరోపించారు.డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గేదే లేదువర్సిటీ యాజమాన్యం తక్షణమే స్పందించి, తమతో చర్చలు జరపాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పించే వరకు మరియు తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఈ నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు సిద్ధం కావాలి

**బజరంగ్ దళ్ పిలుపు-బజరంగ్ దళ్ నూతన సారథుల నియామకం**



ధర్మారం, జూలై 01 : ( ప్రజా కలం ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం వేదికగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రఖండ నూతన కమిటీని బుధవారం రోజున ప్రక టించారు. స్థానిక నాయకుల సమక్షం లో జరిగిన ఈ కార్యక్రమం లో సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతన బాధ్యులను నియమించారు. బజరంగ్ దళ్ ప్రముఖ్ కన్వీనర్‌గా మేడవేన మహేష్‌ను ఎంపిక చేయగా, గోరక్ష ప్రముఖ్‌గా మక్కపెల్లి నరేష్, విద్యార్థి ప్రముఖ్‌గా కొమ్ము మహేందర్ సురక్ష ప్రముఖ్‌గా ముత్యాల మధుకర్, సప్తాహిక్ మిలన్ ప్రముఖ్‌గా మధు, బలో పాసన కేంద్ర ప్రముఖ్‌గా మేడి రాకేష్ బాధ్యతలు స్వీక రించారు. ఈ నియామ కాలను విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి రాజు, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ సంపత్ యాదవ్, సహ సంయోజక్ జుంజుపెల్లి దిలీప్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ సేవ-సురక్ష-సంస్కార్ లక్ష్యంగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. లవ్ జిహాద్ నియంత్రణ, గోరక్షణ, దేవాలయాల పవిత్రతను కాపాడటం లో బజరంగ్ దళ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. హనుమంతుని స్ఫూర్తితో ధర్మారం ప్రఖండలోని ప్రతి గ్రామం లో గ్రామ రక్షక దళంను ఏర్పాటు చేయాలని యువతను హిందూ సమాజ రక్షణ కోసం సిద్ధం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో దొంగతుర్తి సాగర్, పవన్ కళ్యాణ్, ముల్కల అజయ్, ఈరండ్ల రాజుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి గ్రామంలో సేవా కార్యక్రమాలు



ఎండపల్లి, జూలై 01 : ( ప్రజా కలం ప్రతినిధి )లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 జి ఫౌండేషన్ డే సందర్భంగా ర్యాలీ నిర్వ హించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మైక్రో క్యాబి నెట్ లయన్ సామ ఎల్లారెడ్డి, జోన్ చైర్ పర్సన్ లయన్ టి రవీందర్ శెట్టి, డిస్ట్రిక్ కమిటీ చైర్ పర్సన్ లు లయన్ ఏలేటి చంద్రారెడ్డి, లయన్ కె సత్యనారాయణ రావు, గ్రామ ఉపసర్పంచ్ మేరుగు జానీ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన హనుమకొండ కలెక్టర్



హనుమకొండ జులై 1 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శ్వేతను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధి,ప్రజా సంక్షేమం,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## మూడవరోజు కొనసాగిన వార్డు సభ్యుల ఓరియంటేషన్ ప్రక్రియ



మరిపెడ (ప్రజాకలం న్యూస్ జులై 1

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామపంచాయతీలోని రైతు వేదికలో మూడవ రోజు గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ తరగతుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది అని ఎంపీ సోమ్లాల్ తెలిపారు వార్డు సభ్యుల శిక్షణ గ్రామానికి ఎంతో ఉపయోగమని అన్నారు ఈకార్యక్రమంలో ఎంపీవో సోమ్లాల్ ట్రైనర్లు రామోజీ ప్రణయ్,సుమన్,దేవయ్య మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మంజుల, అరుణ్, రాజు,రజిత ఆపరేటర్ ఉమ మరియు ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివ కుమార్ గౌడ్**

(నందిగామ జులై 01 ప్రజా కలం):ప్రతినిధి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వార్డు సభ్యులు లతిశివ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.నందిగామ మండల కేంద్రంలోని 5వ వార్డులో ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు.సర్ ప్రక్రియ ద్వార జరిగే ఉపయోగాలను వివరించారు.స్థానికేతరులు గుర్తించి రెండు చోట్ల ఓట్లను వేయకుండా ఓటర్ జాబితాలో నుంచి తీసేయాలని అన్నారు.ప్రధానంగా స్థానికులకు ఎన్యూమరేషన్ పత్రాల గురించి అవగాహన కల్పించాల్సిన బిఎల్ఓ అందరికి పై ఉన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దమోల రాము,స్వప్న,బిఎల్ఓ అనిత, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియలో ప్రజలు ఓటు జాబితా సవరణచేసుకోవాలి

– వార్డు సభ్యులు బొమ్మగల్ల నర్సిములు
– కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు శివగళ్ళ సుమన్



(నందిగామ జులై 01ప్రజా కలం):ప్రతినిధి నందిగామ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పోలింగ్ బూత్ 19,20, లో బీఎల్ఓ అనిత ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులు బొమ్మగల్ల నర్సింములు, కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు శివగల్ల సుమన్ పాల్గొని గడప గడప తిరిగి సవరణ ప్రక్రియను పరిశీలించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటరు నమోదు వివరాల సవరణ మార్పులు చేర్పులకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల ప్రక్రియలో సహకరించాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా గ్రామ ప్రజలు బాధ్యతగా ముందుకు రావాలని వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దించుకోవాలని వార్డు సభ్యులు బొమ్మగల్ల నర్సింములు, మరియు కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు శివగళ్ళ సుమన్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

## ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్ల అసలు ప్రతులు సమర్పించాలి

ప్రజా కలం జులై 1 (గద్వాల ప్రతినిధి)గద్వాల మండలం, గద్వాల గ్రామ శివారు సర్వే నంబర్లు 968, 969, 979, 980, 983, 984 మరియు 985లలో 2013 సంవత్సరంలో ప్రభుత్వంచే 80 చదరపు గజాల ఇంటి స్థల పట్టాలు పొందిన లబ్ధిదారుల అసలు పట్టా సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు గద్వాల తహసీల్దార్ హరికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఈ పట్టా స్థలాల్లో ప్రస్తుతం రెండు పడక గదుల ఇండ్లు, నర్సింగ్ కళాశాల, ఇతర ప్రభుత్వ భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. దాంతో అక్కడ పట్టాలు పొందిన సుమారు 560 మంది తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించాలని గతంలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. న్యాయస్థానం తీర్పును అనుసరించి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు సంబంధిత లబ్ధిదారుల పట్టాల పరిశీలనకు, ఇతర ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రతి లబ్ధిదారునికి పోస్ట్ ద్వారా వ్యక్తిగత నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. నోటీసు అందుకున్న వారు ఏడు రోజులలోపు తమకు జారీ చేసిన అసలు ఇంటి స్థల పట్టా సర్టిఫికేట్ తో పాటు సంబంధిత ఇతర పత్రాలను గద్వాల తహసీల్దార్ కార్యాలయంకు తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు.

## ఎల్లమ్మ గుడిలోకి మాదిగలను రాకుండా అడ్డుకున్న ఘటన - నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి: - టీఎంహెచ్డీ డిమాండ్



ఖమ్మం జులై 01( ప్రజా కలం న్యూస్ )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాలతో పూజకు వస్తున్న మాదిగ కులస్తులను గౌడ కులస్తులు గుడిలోకి రానివ్వకుండా కుల వివక్ష చూపుతూ అడ్డుకున్న ఘటనపై తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్,దళితరత్న తీవ్రంగా ఖండించినారు . ఈ సందర్భంగా టీఎం హెచ్డీ వ్యవస్థాపకులు జన్ను కనకరాజు,మాదిగ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్మాదిగ, సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:"ఎల్లమ్మ గుడిలోకి బోనాలతో వస్తున్న మాదిగ కులస్తులను 'మీరు అంటరాని కులం వారు' అంటూ గౌడ కులస్తులు అడ్డుకోవడం దారుణం. ఇది రాజ్యాంగ విరుద్ధం. ఇలాంటి మతోన్మాద శక్తులను పోలీసులు తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి."

చరిత్ర మరిచారా: పరశురాముడు తల్లి ఎల్లమ్మను వెంటాడుతుంటే అగ్రకులాలు రానివ్వకపోతే, ఎల్లమ్మ మాదిగ వాడకు వచ్చి తోలు తొట్టిలో దాగి ప్రాణాలు కాపాడుకున్న చరిత్ర తెలియదా. ఎల్లమ్మను మాదిగలు ఆడబిడ్డగా రోజూ పూజిస్తారు. చరిత్ర తెలుసుకోండి అని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.

డిమాండ్లు

1. కొత్తపల్లి ఘటనపై తక్షణమే పోలీసు విచారణ జరిపించి నిందితులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
2. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.
3. గ్రామ మాదిగలకు న్యాయం చేసి, గుడిలోకి అందరికీ సమాన ప్రవేశం కల్పించాలి.

మా మాదిగ జాతికి న్యాయం జరిగేంత వరకు టీఎంహెచ్డీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతుంది. తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎస్సీ, దళితులు అందరూ ఏకమై మాదిగలకు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తాం" అని రాష్ట్ర కమిటీ హెచ్చరించినారు.

## డాక్టర్స్ డే రోజున వైద్యులను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు

మరిపెడ ప్రజాకలం జులై 1 మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భముగా మన మరిపెడ ప్రభుత్వ దవాఖాన మండల వైద్య అధికారి మరియు నెల్లికుదురు ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి రమ్య ని వాసవి క్లబ్- మరిపెడ వారి తరపున సన్మానించడం జరిగింది





ఈ కార్యక్రమములో వాసవి క్లబ్ అధ్యక్షులు గర్రెపల్లి నాగేష్, సెక్రటరీ కటకం కిషోర్, రీజనల్ చైర్మన్ గర్రెపల్లి వెంకన్న, జోన్ చైర్మన్ తల్లాడ చంద్రమోహన్,ఉప్పల నాగేశ్వరరావు, తల్లాడ వెంకటరామారావు,వంగపల్లి భరత్ కుమార్, వంగవీటి భద్రయ్య,ఉప్పల రాంబాబు, గర్రెపల్లి జానకిరామయ్య, గర్రెపల్లి నర్సయ్య, గర్రెపల్లి వెంకన్న,సంకా నాగయ్య తదితరులు పాల్గొనడం జరిగినది.

# రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు వైపు దృష్టి పెట్టాలి

## – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జూలై 01
(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

కలెక్టర్ బుధవారం మామడ మండలం పరిమండల్ గ్రామంలో విస్తృత ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక రైతులు గబ్బర్ సింగ్ చౌహాన్, బిక్కు నాయక్ చౌహాన్ లకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.

ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటల ద్వారా రైతులు అధిక లాభాలు పొందగలుగుతారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ పంటలకు మంచి డిమాండ్ ఉందని, రైతులు పండించిన పంటలకు అధికారులు మార్కెట్ కల్పిస్తారని తెలిపారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంటను సాగు చేసి పంటను అమ్ముతున్న రైతులతో మాట్లాడారు. ఆయిల్ పామ్ పంటలకు మంచి లాభాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. పంటను అమ్ముకునేందుకు అధికారులు మార్కెటింగ్ అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మరింత మంది రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేందుకు ముందుకు రావాలని అన్నారు.ఇతర పంటలతో పోల్చుకుంటే ఆయిల్ పామ్ పంటల సాగుకు నీరు కూడా తక్కువ అవసరం అవుతుంది అన్నారు. అంతర పంటగా ఇతర పంటలు సాగు చేసుకోవచ్చునన్నారు. అవసరానికి మించి ఎరువులను వాడరాదని పేర్కొన్నారు. నానో యూరియా వాడకం వైపు అడుగులు వేయాలన్నారు. అధికారులు రైతులను ఆ విధంగా ప్రోత్సహించాలని చెప్పారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న స్థానిక రైతు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన ఇతర రైతుల నుంచి స్ఫూర్తిని పొంది, అధికారుల ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చామని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమణ, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం రుచికరంగా, నాణ్యతతో ఉందని నిర్వాహకులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్యాంటీన్‌లో పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు. భోజనం అనంతరం కలెక్టర్ యూపీఐ ద్వారా భోజనానికి సంబంధించిన చెల్లింపును స్వయంగా చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భోజనం చేశారు.

**మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి:**

ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు.

బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజూ 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, మందులను ఉచితంగా అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి, వైద్యం సరిగ్గా అందుతుందా, వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను ఆరా తీశారు. ప్రజలు ప్రసవాలు, ఇతర చికిత్సల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని, అప్పుడే ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులకు వివరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆస్పత్రి పర్యవేక్షకులు సరోజ, అధికారులు గోపాల్ సింగ్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్‌లు పాల్గొనాలి

ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ జరగాలి – బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలి
రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం, జూలై 01(ప్రజా కలం న్యూస్)
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 15 రోజులు కీలకమని, ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రీయాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నూతి సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, కోడిరెక్క ఉమాశంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి వి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల నిబద్ధతతోనే ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన ఫలితాలు**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులు--ఉపాధ్యాయుల హాజరు, యూనిఫారాల పంపిణీ, యూడైస్ అప్‌డేట్, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీ-ప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని సూచీల్లో ఖమ్మం జిల్లా ముందంజలో నిలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. యూడైస్ వివరాలను పూర్తిస్థాయిలో నవీకరించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం, ఆలోచించడం, నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ముఖ్యంగా పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, అందరూ సంకల్పంతో పనిచేస్తే ఖమ్మం జిల్లా విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఈఓ సదానందం, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టలు

ప్రజా కలం జులై 1 (గద్వాల ప్రతినిధి) పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ సీతరామచంద్ర విగ్రహ ప్రతిష్ఠ, శ్రీ వినాయక, శ్రీ శివపార్వతులు, ధ్వజస్థంభ, నవగ్రహాలు, దక్షిణామూర్తి, నాగప్రతిష్టలు ఘనంగా జరిగాయి. గద్వాల మండలం ఐస్రాచెరువు-2 శివపురంలో ఈ నెల27 నుండి జూలై1 వరకు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ సీతరామచంద్ర విగ్రహ ప్రతిష్ఠ శ్రీ వినాయక. శ్రీ శివపార్వతులు. ధ్వజస్థంభనవగ్రహాలు, దక్షిణామూర్తి, నాగప్రతిష్ఠలు ఘనంగా జరిగాయి.జూన్ 27న ప్రభాత సేవ వేద పారాయణము యాగశాలపై వేశము మహాగణపతి శ్రీ విరాట్ విశ్వకర్మ పూజలు, పుణ్యాహావచనము సర్వతోభద్రమండల ఆదిత్యాది నవగ్రహ పంచబ్రహ్మ వాస్తుకలశాదారుల వస్త్రసమర్థకర్త కంకణ ధారణ అఖండ ప్రతిష్ఠ అగ్ని ప్రజ్వాలను సకలదేవతా మూర్తిభవ హోమము మహామంగళహారతి ప్రసాద వితరణ,28న ప్రభాత సేవ వేదపారాయణము వీరబ్రహ్మ సూక్తపారాయణము శ్రీరామచంద్ర సీత లక్ష్మణ ఆంజనేయ హోమము సమస్త దేవత హోమము ఆరాధ్యహోమము మంగళ హారతి ప్రసాద వితరణ,29న ప్రభాత సేవ వేద పారాయణము గణపతి పూజ గణావత్సహోమము సర్వతోభద్రమండల హోమము నవగ్రహ హోమము, పంచబ్రహ్మ వాస్తు దేవతాహోమము జేజినాయన సహస్ర నామహోమము సమస్త వివిధ విగ్రహహోమము జలాధివాసహోమము హారతి ప్రసాద వితరణ,30న ప్రభాత సేవ వేదపారాయణము శ్రీ జగన్మాత సహస్రహోమము, ధాన్యాధిరాసవాృత్తి విగ్రహము సమస్త విగ్రహములకు పంచామృత ఓషజసూక్తి అభిషేక సమస్త పూజాకార్యక్రమము మంత్రపుష్పము వేదనీరాజనము మహామంగళ హారతి



ప్రసాదవినియోగము జరిగాయి.బుధవారము ప్రభాతసేవ వేదపారాయణము గణపతి పూజ పుణ్యాహావాచనము వీరనారీస్తోత్రకదంబము గర్తపూజ నవనిక్షేపణ నవపాషాణ నిక్షేపణ ఈశ్వర బీజనిక్షేపణ యంత్రస్థాపన కళాస్నాసము కుంబ పూజ సువాసి నిదర్శనము. మహామంగళహారతి ఖడ్గన్యాసము వీరంగన్యాము మహానివేదన సమర్జన భక్తాదులకు దివ్యదర్శనము శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రుల శాంతకళ్యాణము, సీతారామచంద్ర కళ్యాణము వేదమంత్రాల మధ్య నిర్వహించారు. అనంతరము అఖండ అన్నదానము వేదశాంతి జరిగాయి. ఈ కార్యక్రమంఖాజన్నగౌడు నారాయణమ్మ పితాధిపతులు బ్రహ్మశ్రీ గోవిందస్వాముల వారు పూర్వపు మఠాధిపతుల కుమారులు శతాధిక ప్రతిష్ఠాచార్యులు శ్రీ ఈశ్వరీదేవి మఠం, కందిమల్లాయ పల్లి, బ్రహ్మంగారి మఠం, కడప జిల్లా ఆధ్వర్యంలో జరిగాయనీఆలయ ధర్మకర్త యం. రాజేశ్వర రావు యం. సత్యమ్మ వారి కుటుంబ సభ్యులు శివపురం గ్రామ పెద్దలు, భజన మండలి బృందం తెలిపారు.

## పాండురంగ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

నిర్మల్ జులై01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) : కుబీర్ మండల కేంద్రంలోని విట్ఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పాండురంగ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ నిపుణులైన వైద్య బృందం హాజరైంది. పరిసర గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు రోగులను క్షుణ్ణంగా పరీక్షించి, బిపి, షుగర్ వంటి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండురంగ సేవాసమితి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరావతిలో రిటర్నబుల్ రెసిడెన్షియల్

## కమర్షియల్ ప్లాట్ల 'రీ-సేల్' లావాదేవీలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగానికి మళ్లీ అద్భుతమైన పూర్వవైభవం వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణ పనులను దాదాపు రూ. 48 వేల కోట్లతో వేగవంతం చేయడం, ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల విడుదల వంటి సానుకూల పరిణామాలు మార్కెట్‌కు కొత్త బూస్ట్ ఇచ్చాయి. రిటర్నబుల్ రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల 'రీ-సేల్' లావాదేవీలు ప్రస్తుతం రికార్డు స్థాయిలో ఊపందుకున్నాయి.రాజధాని కోర్ ఏరియా పరిధిలోకి వచ్చే తుళ్లూరు, మంగళగిరి, మందడం, వెలగపూడి పరిసర ప్రాంతాల్లోని భూములకు ఇప్పుడు ఇన్వెస్టర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. ఒకప్పుడు వెలవెలబోయిన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఇప్పుడు కొనుగోలుదారులు, రియల్టర్ల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లతో నిత్యం హడావుడిగా మారుతున్నాయి. ముఖ్యంగా తుళ్లూరు పరిసరాల్లో ఐదేళ్ల క్రితం చదరపు గజం రూ. 12,000 నుంచి రూ. 15,000 పలికిన సీఆర్డీయే ప్లాట్ల ధరలు, ఇప్పుడు డిమాండ్‌ను బట్టి గజం రూ. 35,000 నుండి ఏకంగా రూ. 55,000 మార్కును తాకాయి. పక్కా లీగల్ క్లియరెన్స్, ప్రభుత్వ గుర్తింపు ఉండటంతో హైదరాబాద్, బెంగళూరు సహా ఎన్ఆర్ఐ ఇన్వెస్టర్లు ఇక్కడి ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు.రాజధాని కోసం నాడు భూములిచ్చిన రైతులకు సీఆర్డీయే ఇటీవలే వీధిపోట్లు, వాస్తు లోపాలు లేని ప్లాట్లను లాటరీ ద్వారా కేటాయించి ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేసింది. ల్యాండ్ పూలింగ్ ప్లాట్ల తొలి విడత రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం ఎటువంటి ఫీజు వసూలు చేయకపోవడంతో రైతులు వేగంగా ప్రక్రియ ముగిస్తున్నారు. అలా రిజిస్ట్రేషన్ పూర్తయిన ప్లాట్లను సొంత అవసరాల కోసం, ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా రైతులు ఓపెన్ మార్కెట్‌లో విక్రయిస్తుండటంతో క్రయవిక్రయాల సర్కిల్ వేగంగా తిరుగుతోంది. టైటిల్ పక్కాగా ఉండటం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో ఎలాంటి లీగల్ రిస్క్ లేని ఈ ప్లాట్లను కొనేందుకు బయ్యర్లు ఎగబడుతున్నారు. మరో వైపు ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇందుకు పూర్తి భిన్నమైన, విచిత్రమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. సొంత యువత భవిష్యత్తు కోసం, పక్క రాష్ట్రాల రాజధానులపై ఆధారపడే అవసరం లేకుండా ప్రభుత్వం ఎంతో ప్రణాళికాబద్ధంగా నిర్మిస్తున్న సొంత రాజధాని అమరావతిపై.. సొంత రాష్ట్రానికి చెందిన వారే కుట్రలు చేయడం, దాన్ని కొంతమంది సమర్థించడం నవ్యాంధ్రకు పట్టిన పెద్ద దౌర్భాగ్యం. ఈ వైఖరి ఎలా ఉందంటే.. "నా కన్ను పోయినా పర్వాలేదు.. ఎదుటివారికి శకునం కాకూడదు" అన్న చందంగా, మన కొంపను మనమే తగులబెట్టుకున్నట్లు ఉంది. "వ్యక్తిగతంగా మాకు ఎలాంటి లాభం లేదు కాబట్టి, అమరావతితో మాకేం పని?" అని భావించే కొంతమంది అమాయకులను, స్వార్థపరులను అడ్డం పెట్టుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, దాని అనుకూల శక్తులు కుట్రలకు తెరలేపుతున్నాయిఐదేళ్ల కాలంలో జగన్ మోహన్ రెడ్డి అమరావతిని పూర్తిగా పాడుబెట్టి, ఒక అడవిలా మార్చేసిన వైనాన్ని రాష్ట్రం చూసింది.ఆ 'జంగిల్' క్లియర్ చేయడానికే కొత్త ప్రభుత్వానికి దాదాపు ఆరు నెలల కాలం పట్టిందంటే విధ్వంసం ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఆ అవరోధాలన్నింటినీ దాటుకుని, గత ఏడాదిన్నర కాలంగా శ్రమించి రాజధాని పనులను మళ్లీ పట్టాలెక్కించిన తరుణంలో.. ఇప్పుడు మళ్లీ బెంగళూరు వేదికగా కుట్రల పర్వం ప్రారంభం కావడం ఘోరం. రాజధాని అనేది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన భూముల వ్యవహారం కాదు.అది కోట్లాదిమందిఆంధ్రుల ఆత్మగౌరవం, రాబోయే తరాల ఉపాధి కేంద్రం. ఇటువంటి మహోన్నత ప్రాజెక్టును రాజకీయ కక్ష సాధింపుల కోసం దెబ్బతీయాలని చూడటం రాష్ట్ర ద్రోహమే అవుతుంది.

# పీవీ సునీల్ రిటైర్మెంట్ అనుహ్యం



విజయవాడ : సుదీర్ఘకాలం పాటు వివాదాలకు కేంద్రీకృతంగా మారిన సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ సీఐడీ మాజీ అడిషనల్ డీజీ పీవీ సునీల్‌కు మార్‌కు కూటమి ప్రభుత్వం ఊహించని గట్టి షాక్ ఇచ్చింది. ఈ నెలాఖరున ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే ఆయనను జూన్ 30న "సేవల నుంచి కేవలం రిలీవ్" చేస్తూ అత్యంత సంచలన ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. ఆల్ ఇండియా సర్వీస్ నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు ఐపీఎస్ వర్గాలతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది.సాధారణంగా ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ఎలాంటి మచ్చ లేకుండా తన సుదీర్ఘ సర్వీసును ముగిస్తే, ప్రభుత్వం పూర్తి రిటైర్మెంట్ ప్రయోజనాలతో గౌరవంగా పంపిస్తుంది. కానీ, సునీల్‌కుమార్ వ్యవహారంలో సర్కార్ చట్టబద్ధమైన వీడ్కోలుకు బదులు పోలీస్ ఎస్కేప్ రూట్ ను క్లోజ్ చేసే వ్యూహాన్ని ఎంచుకుంది. ఆయనపై ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యం, ల్యాండ్ గ్రాబింగ్, ఫోర్జరీ మరియు క్రిమినల్ కేసులపై సాగుతున్న విచారణలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండేందుకే ఈ రిలీవింగ్ అస్త్రాన్ని ప్రయోగించింది. ఆయన విధుల్లోంచి తప్పుకున్నప్పటికీ, నిందితుడిగా ఆయనపై ఉన్న దర్యాప్తు సంస్థల విచారణలు సివిల్ వ్యక్తిగా యథాతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ తాజా ఉత్తర్వుల వల్ల పీవీ సునీల్‌కుమార్‌కు తక్షణమే భారీ ఆర్థిక, సాంకేతిక షాక్‌లు తగలనున్నాయి. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్ ప్రకారం.. ఇలా విచారణలు పెండింగ్‌లో ఉంచి రిలీవ్ చేసినప్పుడు, సదరు అధికారికి అందాల్సిన పూర్తి స్థాయి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిగా నిలిచిపోతాయి. ఆయనకు కేవలం బతుకుదెరువుకు అవసరమైన తాత్కాలిక ప్రావిజనల్ పెన్షన్ మాత్రమే అందుతుంది. రేపు విచారణ ముగిసి కోర్టులో కానీ, శాఖా పరంగా కానీ ఆయన దోషిగా తేలితే.. ఈ పెన్షన్‌ను కూడా శాశ్వతంగా రద్దు చేసే లేదా భారీగా కోత విధించే సర్వాధికారాలు ప్రభుత్వానికి లీగల్‌గా సంక్రమిస్తాయి.ఏపీ ప్రభుత్వం తదుపరి కఠిన చర్యల కోసం రాష్ట్ర డీజీపీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జూన్ 30న సాయంత్రం ఆయన ఆఫీస్ నుంచి రిలీవ్ అయిన వెంటనే, ఆయనపై ఉన్న క్రిమినల్ కేసుల దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని, చట్టపరమైన చర్యల కోసం అవసరమైన చార్జ్‌షీట్లను కోర్టుల్లో దాఖలు చేయాలని సూచించింది. గత వైసీపీ హయాంలో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సునీల్‌కుమార్.. పదవీ విరమణతోనైనా కేసుల నుంచి విముక్తి లభిస్తుందని ఆశించినా, కూటమి ప్రభుత్వం నిబంధనల ఉచ్చుతో వేసిన పక్కా స్కెచ్‌తో ఆయన భవిష్యత్తు ఇప్పుడు పూర్తిగా అంధకారంలో పడిపోయింది.

# బెజవాడలో అన్నదమ్ముల మధ్య సవాల్

విజయవాడ : విజయవాడలో అన్నా దమ్ముల రాజకీయ సమరం జోరుగా సాగుతోంది. ఒకరు ఎంపీగా ఉన్నారు. మరొకరు మాజీ ఎంపీ. ఈ ఇద్దరి మధ్యన చిచ్చు రాజుకుంది. ఎత్తులు పై ఎత్తులతో అన్నదమ్ముల పాలిటిక్స్ సాగుతోంది. తాజాగా చూస్తే కేశినేని నాని ఎంపీ చిన్ని మీద ఏకంగా భూకబ్జా ఆరోపణలతో అతి పెద్ద బాంబునే వేశారు. కేశినేని చిన్ని ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేశారంటూ కేశినేని నాని గట్టిగానే టార్గెట్ చేశారు. దీంతో విజయవాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కిందివిజయవాడ ఎంపీ కేశినేని చిన్ని హైదరాబాద్ దగ్గరలోని షంషిగూడలో 112.72 ఎకరాల ప్రభుత్వ భూమిని భారీగా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని కేశినేని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈసారి ఆయన నేరుగా తెలంగాణా ముఖ్యమంత్రినే మధ్యలోకి తీసుకుని వచ్చారు. తాను ఈ భూకబ్జా యత్నం విషయంలో రేవంత్ రెడ్డికే బహిరంగంగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ఈ భూమిని నిజానికి టీజీ ఐఐసీ ఐటీ పార్క్ కోసం కేటాయించింది అని నాని పేర్కొన్నారు. అయితే విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆయనకు సంబంధించిన సంస్థలు అయితే ఒక మోసపూరితమైన న్యాయపరమైన ఒప్పందం ద్వారా ఆ భూమిని అక్రమంగా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని నాని విమర్శించారు.ఇక ఇది పక్కాగా ప్రభుత్వం భూమి అని ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు ఎలాంటి యాజమాన్యం హక్కులు లేనే లేవని ఆ జిల్లా కలెక్టర్ కూడా సమర్పించిన అఫిడవిట్ లో స్పష్టం చేసారు అని నాని తెలిపారు. అందువల్ల ఈ ఆరోపితమైన ఆక్రమణను అడ్డుకోవాలని ఆయన కోరారు. అంతే కాదు ఇందులో ఎవరి ప్రమేయం ఉందో వారి మీద క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డికి డైరెక్ట్ గానే వినతి చేసారు. అంతే కాదు ఒక ప్రభుత్వ భూమిని రక్షించే విషయంలో హైడ్రా అలాగే ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ కూడా జోక్యం చేసుకోవాలని కూడా కేశినేని నాని కోరడం విశేషం.కేశినేని నాని ఈ ఆరోపణలు చేస్తూ ఊరుకోలేదు. తన సోషల్ మీడియా ద్వారా చేసిన ఆ ఆరోపణలతో కూడిన ట్వీట్ ని ఆయన తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, అలాగే ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా అగ్ర నేతలు అందరికీ ట్యాగ్ చేయడం విశేషం. చిన్ని రియాక్షన్ : ఇదిల ఉంటే తన మీద సోదరుడు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని ఇప్పటికే కేశినేని చిన్ని లీగల్ నోటీసులు జారీ చేశారు. అంతే కాదు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇపుడు ఏకంగా వేల కోట్ల రూపాయల విలువలైన ప్రభుత్వ భూమిని చిన్ని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారు అని నాని ఆరోపణలు చేయడంతో చిన్ని ఏమి చేస్తారు అన్న చర్చ సాగుతోంది. మొత్తం మీద చూస్తే కేశినేని బ్రదర్స్ ల మధ్య రచ్చ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు అని అంటున్నారు.

## భోగాపురం లో కేంద్ర విద్యాశాఖ

# మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పర్యటన

భోగాపురం : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కలిసి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజయనగరం జిల్లా భోగాపురం లోని పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఆధునిక విద్యా బోధ న, మౌలిక వసతులను మంత్రులు పరిశీలించారు. విద్యార్థులు, ఉపా ధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.పార్వతి, విద్యార్థులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు.పాఠశాల మొత్తం కలియ తిరిగిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వసతు లను పరిశీలించారు. ముందుగా జాదు పిటారా కిట్ ను కేంద్ర మంత్రి పరిశీలించారు. జాదు పిటారా కిట్ గురించి సిబ్బంది, మంత్రి లోకేష్ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ శాల విద్యాశాఖ అందిస్తున్న స్టూడెంట్ ప్రోగ్రెస్ కార్డ్, అసెస్ మెంట్ బుక్ లెట్ ను కేంద్ర మంత్రికి లోకేష్ చూపించారు. విలువల విద్య కోసం ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలతో రూపొందించిన పుస్తకాల గురించి మంత్రి లోకేష్ విశదీకరించారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ ను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పరిశీలించారు.

# రెండు ఎమ్మెల్సీ సీట్లకు 10 మంది పోటీ

విజయవాడ : కూటమి నేతలకు నామినేటెడ్ పదవులు ఊరిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికల సందడి ముగిసిన వెంటనే, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ రేసు మొదలైంది. వచ్చేనెలలో ఇద్దరు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. ఈ ఇద్దరూ గవర్నర్ కోటాలో ఎంపికైన వారే కావడంతో ఆ రెండు స్థానాలను అధికార కూటమి దక్కించుకునే పరిస్థితి ఉందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే చాన్స్ రావడంతో కూటమి నేతలు ఎవరికి చాన్స్ ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. రెండేళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్న పలువురు నేతలు ఈ సారైనా అధిష్టానం తమకు అవకాశం ఇస్తుందా? లేక ఈ సారి కూడా 'సారీ' అంటూ చేతులు దులుపుకుంటుందా? అని టెన్షన్ పడుతున్నారు.వచ్చేనెల 27తో శాసనమండలిలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఎంపికైన జకియా ఖానం, పండుల రవీంద్రబాబు పదవీకాలం ముగియనుందని శాసన మండలి రికార్డులు ద్వారా తెలుస్తోంది. దీంతో ఆ రెండుస్థానాల భర్తీకి జులైలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని అంటున్నారు. జూన్ లో 4 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగితే, పలువురు ఆశావహులు పోటీ పడ్డారు. కానీ, రకరకాల సమీకరణాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ నలుగురు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సమయంలో పలువురు ఆశావహులకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. దీంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై వారు ఆశ పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది ఎమ్మెల్సీ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. వీరిలో గత ఎన్నికల సమయంలో సీట్లు కోల్పోయిన త్యాగరాజులే ఎక్కువగా ఉన్నారు. ఇలా ఎమ్మెల్సీ పదవులు కోరుకుంటున్న వారిలో టీడీపీ నేతలే ఎక్కువగా ఉన్నారు. వీరిలో ప్రధానంగా మాజీ మంత్రి, సీనియర్ నేత దేవినేని ఉమాతోపాటు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, బుద్ధా వెంకన్న, వంగవీటి రాధాకృష్ణ, మహాసేన రాజేశ్ వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ఐదుగురికి ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని 2024 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేస్తున్నారు.సాక్ష్యంగా నిలిచిన మరో వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కోసం టికెట్ వదులుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ విషయంలో పార్టీ కేడర్ కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తోందని అంటున్నారు. తాజాగా ఆయనను నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతల నుంచి కూడా తప్పించారు. దీంతో వర్మ త్యాగం నిష్ఫలం అయిందని అసంతృప్తి కేడర్ లో వ్యక్తమవుతోందని అంటున్నారు. అయితే వర్మకు తగిన న్యాయం చేయాలని ముఖ్య నేతలు ఇద్దరూ భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఈ సారి ఎమ్మెల్సీ చాన్స్ ఇస్తారా? లేదా? అన్నది ఆసక్తి రేపుతోంది.నిందితుడికి మరణ దండన ఖాయం చేసిన కోర్టు మరోవైపు మైలవరం సీటు వదులుకున్న దేవినేని ఉమా, విజయవాడ పశ్చిమ సీటును త్యాగం చేసిన బుద్ధా వెంకన్న, పి.గన్నవరం నుంచి పోటీకి అవకాశం దక్కినా, చివరి నిమిషంలో అధిష్టానం సూచనతో వెనక్కి తగ్గిన మహాసేన రాజేశ్ కూడా ఎమ్మెల్సీ ఆశావహులుగా గట్టి పోటీ ఇస్తున్నారని చెబుతున్నారు. ఇక పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా పేరు కూడా చాలాసార్లు తెరపైకి రావడం, ఆ తర్వాత మరుగున పడిపోవడం జరుగుతోందని చెబుతున్నారు. దీంతో ఆయన పేరు ఈ సారి అయినా పరిశీలిస్తారా? లేదా? అన్నది చూడాల్సివుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం కాపు సామాజిక వర్గం కేంద్రంగా రాజకీయం నడుస్తున్ననేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రాధా పేరు పరిశీలించే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తానికి మరో నెల రోజుల్లో భర్తీ అయ్యే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులు కూటమిలో ఆసక్తికర రాజకీయానికి తెరతీశాయని అంటున్నారు. ఈ విషయంలో ప్రధాన నేతలు ఇద్దరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేదే ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.ఇ

# వైసీపీ టార్గెట్ పోలీస్

గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తాజా రాజకీయ వ్యూహాలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ప్రజాక్షేత్రంలో తమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ప్రధాన ప్రతిపక్షం, శాంతిభద్రతలను కాపాడే పోలీసు వ్యవస్థనే తమ ప్రధాన ప్రత్యర్థిగా మార్చుకున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆ పార్టీ సీనియర్ నేత పేర్ని నాని ఒక పోలీసు అధికారిని ఉద్దేశించి "మూడేళ్ల తర్వాత నీ సంగతి చూస్తానురా " అంటూ బహిరంగంగానే హెచ్చరించడం, మరోవైపు సాయికృష్ణ ఇష్యూను సాకుగా చూపిస్తూ మొత్తం పోలీసు శాఖనే నిందితులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ఇందులో భాగమే.రాజకీయ ప్రయోజనాల కోసం పదే పదే పోలీసులపై ఇలాంటి ఒత్తిళ్లు తీసుకురావడం పక్కా ప్రణాళిక ప్రకారమే జరుగుతోందనే అనుమానాలు బలపడుతున్నాయి.వైసీపీ ఇలా పద్ధతి ప్రకారం పోలీసుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం వెనుక ఒక లోతైన వ్యూహం దాగి ఉంది. శాంతిభద్రతలను పర్యవేక్షించే వ్యవస్థను మానసికంగా భయపెట్టడం ద్వారా, క్షేత్రస్థాయిలో తమ అరాచక రాజకీయాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగించవచ్చనేది ఆ పార్టీ అగ్రనాయకత్వం ఆలోచనగా కనిపిస్తోంది. తాము అధికారంలో లేనప్పటికీ.. రేపు రాబోయే రోజుల్లో తామే వస్తామంటూ హెచ్చరికలు జారీ చేయడం ద్వారా, విధుల్లో ఉన్న అధికారులు చట్టప్రకారం కఠిన నిర్ణయాలు తీసుకోకుండా వెనకడుగు వేసేలా 'ఫియర్ సైకాలజీ'ని ప్రయోగిస్తున్నారు.ఇలాంటి ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడకే ప్రమాదకరంగా మారుతోంది. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులపైనే భౌతిక దాడులకు దిగడం, లేదా వారిని వ్యక్తిగతంగా, సామాజికంగా బద్నాం చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న కానిస్టేబుల్స్ నుంచి ఉన్నతాధికారుల వరకు తీవ్ర అసంతృప్తి నెలకొనే అవకాశం ఉంది.

పోలీసుల రక్షణకే ముప్పు వాటిల్లితే, రేపు సామాన్య ప్రజల భద్రతకు ఎవరు గ్యారెంటీ ఇస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రతిపక్షం చేస్తున్న ఈ వ్యూహాత్మక దాడులను కేవలం ఒక రాజకీయ ప్రక్రియగా వదిలేస్తే, అది భవిష్యత్తులో మరింత శాంతిభద్రతల క్షీణతకు కారణమవుతుందిఈ అరాచక, బెదిరింపు రాజకీయాలను నిర్వీర్యం చేయాల్సిన బాధ్యత ఇప్పుడు పోలీసు యంత్రాంగంపైనే ఉంది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, విధులకు ఆటంకం కలిగిస్తూ పోలీసుల స్థైర్యంపై దాడి చేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టకూడదని మేధావులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా, చట్టాన్ని ఉల్లంఘించే నాయకులకు చట్టపరంగానే సరైన 'షాక్ ట్రీట్‌మెంట్' ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం పెరుగుతుందని, పోలీసుల ఆత్మస్థైర్యం చెక్కుచెదరకుండా నిలబడుతుందని పౌర సమాజం గట్టిగా ఆకాంక్షిస్తోంది.

మైండ్ గేమ్...ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ అన్ని ప్రధాన విషయాల్లోనూ అధికార పార్టీని ట్రాప్ లోకి లాగే ప్రయత్నం చేస్తుంది. ప్రజలకు అవసరమైన అంశాలతో పాటు సామాజికపరమైన అంశాలను కూడా తమకు అనుకూలంగా మలచుకుంటూ, అధికార పార్టీని ఇబ్బందులపాలు చేయడానికి ప్రయత్నిస్తుంది. వైసీపీ ట్రాప్ లో కొంత వరకూ టీడీపీ పడుతున్నట్లే కనిపిస్తుంది. ఆ ఒక్కటి చాలదూ.. అన్నట్లు ఇక వైసీపీ నాయకత్వం వేగం పెంచింది. పాలిటిక్స్ లో హీట్ తగ్గకుండా ప్రతి రోజూ వార్తల్లో నిలిచి ఉండేలా చూసుకుంటూ అధికార పార్టీని ఇబ్బందుల పాలు చేయడానికి వేస్తున్న ప్లాన్ ఎంత వరకూ ఫలిస్తుందో తెలియదు కానీ, కొంత వరకూ సక్సెస్ అయినట్లే కనిపిస్తుంది... విజయవాడలో సాయికృష్ణ అదృశ్యం కేసులోనూ వైసీపీ వెంటనే రియాక్ట్ అయి బాధిత కుటుంబాన్ని జగన్ పరామర్శించిన తర్వాతనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, తొలుత విచారణకు ఆదేశించి, ఆ తర్వాత సిట్ ను నియమించిందని వైసీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటుంది. నిజానికి అప్పటి వరకూ విజయవాడలోని టీడీపీ నేతలు కూడా దీనిని పట్టించుకోలేదు. కానీ ప్రధాన సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వైసీపీ ప్రయత్నించడంతో తాము వెనకబడి పోతామన్న భయంతో టీడీపీ పరుగులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్న కామెంట్స్ సొంత పార్టీ సోషల్ మీడియాలోనే వినిపిస్తున్నాయి.

దీనిని పూర్తిగా కొట్టిపారేయలేని పరిస్థితి. మరొకవైపు నిన్న వైసీపీ నేతలు రాజధాని అమరావతి పర్యటన పెట్టుకోవడం కూడా అందులో భాగమే. అమరావతికి వెళ్లేందుకు వైసీపీ నేతలు చేసిన ప్రయత్నాలను టీడీపీ నేతలు అడ్డుకుంటారని తెలుసు. కానీ కావాలనే వైసీపీ నేతలు అమరావతి పర్యటనకు బయలుదేరారు. వారు ఊహించినట్లుగానే టీడీపీ నేతలు దాడికి దిగారు. దీంతో కానిస్టేబుల్ కు గాయాలయ్యాయి. అంతే కాదు.. తమ పార్టీకి కావాల్సిన మైలేజీ లభించిందని వైసీపీ తన రాజధాని ప్రయాణాన్ని మానుకుంది.

# అలా ముగిసిన శ్రీ లక్ష్మి ముగింపు

విజయవాడ : సీనియర్ ఐఏఎస్ అధికారిణి వై.శ్రీలక్ష్మి రిటైర్ అయ్యారు. ఈ నెల 25న ఆమెకు పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత రిటైర్మెంటుకు ఐదు రోజుల ముందు పోస్టింగ్ ఇచ్చినా, వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో శ్రీలక్ష్మి కేవలం రెండు రోజులు మాత్రమే విధులకు హాజరయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందులో ఒక రోజు బాధ్యతలు తీసుకోవడానికి సరిపోగా, రెండో రోజు రిటైర్మెంటు ఉత్తర్వులు తీసుకున్నారు. ఈ విధంగా ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ఎలాంటి ప్రాధాన్యం లేని పోస్టులో రిటైర్ అవ్వడం హాట్ టాపిక్ అవుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డితో ఉన్న సంబంధాలు కారణంగా ప్రభుత్వం శ్రీలక్ష్మిని రెండేళ్లుగా వెయిటింగులో పెట్టిందని అంటున్నారు. ఇక రిటైర్మెంటును దృష్టిలో పెట్టుకుని న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా శ్రీలక్ష్మికి పోస్టింగు ఇచ్చిందని అంటున్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారిణి వై.శ్రీలక్ష్మి ఉద్యోగ జీవితానికి కూటమి ప్రభుత్వం విలక్షణమైన ముగింపు చెప్పిందని అంటున్నారు. కేంద్ర కేబినెట్ కార్యదర్శి హోదాలో రిటైర్ కావాల్సిన శ్రీలక్ష్మి ఎటువంటి గుర్తింపు లేని పోస్టులో రిటైర్ కానుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 22 ఏళ్లకే సర్వీసులోకి వచ్చిన శ్రీలక్ష్మి ఉమ్మడి రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కు వెళ్లిపోయారు. అయితే గత ప్రభుత్వంలో తెలంగాణ కేడర్ నుంచి ఏపీకి మారిన శ్రీలక్ష్మి మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరిగా పనిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగుకు నోచుకోక రెండేళ్లుగా వెయిటింగులో ఉన్నారు. అంతా సక్రమంగా ఉంటే ఆమె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేదా కేంద్ర కేబినెట్ కార్యదర్శి ర్యాంకులో రిటైర్ కావాల్సివుందని అంటున్నారు. కానీ, ఆమెపై ఉన్న కేసుల కారణంగా ఆలిండియా సర్వీసుల్లోని అత్యున్నత పోస్టులకు అర్హత కోల్పోయారని వ్యాఖ్యానిస్తున్నారు.ఇక 1988లో సర్వీసులోకి వచ్చిన శ్రీలక్ష్మి దాదాపు 38 ఏళ్లపాటు ఐఏఎస్ అధికారిణిగా వివిధ హోదాల్లో పనిచేశారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో గనుల శాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఓబుళాపురం మైనింగ్ స్కాంలో ఇరుక్కుని కెరీర్ లో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని చెబుతున్నారు. ఓబుళాపురం మైనింగ్ స్కాం నిందితుల జాబితాలో శ్రీలక్ష్మిని సీబీఐ చేర్చడంతో 2011లో అరెస్టు అయ్యారు. ఆ తర్వాత ఈ కేసు విషయమై న్యాయపోరాటం చేస్తూ పలుమార్లు జైలుకు వెళ్లడం, బెయిలుపై రావడం ద్వారా ఆమె కెరీర్ తీవ్ర ఇబ్బందుల్లో పడిపోయిందని అంటున్నారు.

ఈ వ్యవహారం వల్లే పెద్ద పోస్టింగులకు నోచుకోలేకపోయారని అంటున్నారు. చివరికి రిటైర్మెంట్ సమయంలోనూ ఓబుళాపురం మైనింగ్ స్కాం భూతంలా వెంటాడడంతో సాధారణ పరిపాలన శాఖలో జీపీఎం అండ్ ఏఆర్ విభాగంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సరిపెట్టుకోవాల్సి వచ్చిందని అంటున్నారు. సాక్ష్యంగా నిలిచిన మరో వ్యక్తి యంగ్ అండ్ డైనమిక్ ఆఫీసర్ గా కెరీర్ ప్రారంభించిన శ్రీలక్ష్మి.. ఉమ్మడి రాష్ట్రంలో ఓబుళాపురం మైనింగ్ ద్వారా అత్యంత వివాదాస్పద అధికారిణిగా ముద్రపడ్డారని అంటున్నారు.



## దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం.

సిద్దిపేట జూలై 01. ప్రజాకలం

దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ కౌన్సిలర్ బి. శివకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు మంగ్తా నాయక్, సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉచిత బహుమతులు, క్యాష్ ప్రైజ్‌ల పేరుతో జరిగే మోసాలు, ఏపీకే (APK) లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని సైబర్ భద్రతకు సంబంధించిన విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, దయానంద్, సుధాకర్, రాజు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భాగ్యమ్మ, రమ్య, నాగేశ్వరరావు, పవన్ కుమార్, సమత, గంగారం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మజ జన్మదిన వేడుకలు

హైదరాబాద్,జూలై 01(ప్రజా కలం ప్రతినిధి)

బి ఆర్.ఎస్ సీనియర్ నాయకురాలు పద్మజా జన్మదిన వేడుకలు అంబర్పేట నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణానికి తోడ్పడే



విధంగా మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారు, పద్మజ ప్రముఖ న్యాయవాది ఫ్యామిలీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు పద్మజా ముదిరాజ్ జన్మదిన సందర్భంగా హరితసేన అంబర్పేట నియోజకవర్గం తరఫున బాగ్ అంబర్పేట్ డివిజన్ లో మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణానికి తోడ్పడే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరితసేన అంబర్పేట నియోజకవర్గం అధ్యక్షులు నిరంజన్ పూలే ,డివిజన్ అధ్యక్షులు ఏ సురేష్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, బాలరాజ్,మిర్యాల రవీందర్,శ్రీహరి సంతోష్ మరియు సీనియర్ నాయకురాలు స్వర్ణలత, స్వరూప,స్వప్న అనిత,నిమ్మల యాదగిరి, కాలనీవాసులు వెంకటేష్ గౌడ్,లావణ్య పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను


# వీబీజీ రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి:

## గ్రామీణ కార్మికుల హక్కులను హరించే నిబంధనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి



గజ్వేల్:01జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ (వీబీజీ రాంజీ) చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు.

అఖిల భారత సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త నిరసన పిలుపు మేరకు గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో గ్రామీణ కార్మికులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్ల స్వామి మాట్లాడుతూ,వామపక్ష పార్టీల చొరవతో యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రాంజీ చట్టంలో గ్రామీణ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే అనేక కఠిన నిబంధనలు చేర్చిందని విమర్శించారు. గతంలో ఈ పథకానికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే నిధులు అందించేదని, ప్రస్తుతం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించే విధంగా మార్పులు చేయడం వల్ల భవిష్యత్తులో పథకం అమలు అనేక రాష్ట్రాల్లో ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు.

ఉపాధి హామీ పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతున్నామని ప్రభుత్వం ప్రకటిస్తూనే, అందుకు అవసరమైన నిధులను తగ్గించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కొత్త చట్టంలోని నిబంధనలను పరిశీలిస్తే కార్మికుల హక్కులకు రక్షణ లేదని,వేతనాల చెల్లింపులో జాప్యం జరిగితే బాధ్యత ఎవరిదనే అంశంపై స్పష్టత లేదన్నారు. పని హాజరు నమోదు కోసం ఫేస్ ఆథెంటికేషన్ విధానాన్ని అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు, వేలిముద్రలు లేదా ముఖ గుర్తింపు విఫలం కావడం వంటి సాంకేతిక ఇబ్బందులతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కష్టపడి పనిచేసే కార్మికుల శారీరక మార్పులను కూడా సాంకేతిక వ్యవస్థ గుర్తించలేకపోతున్న సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో పని కల్పించే హక్కు కార్మికుల చేతుల్లో కాకుండా సాంకేతిక వ్యవస్థ ఆధీనంలోకి వెళ్లినట్లవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వరుసగా 60 రోజుల పాటు పని లేకపోతే ఉద్యోగ కార్డును నిలిపివేసే నిబంధన పేద కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. వెంటనే వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని,లేకపోతే గ్రామీణ స్థాయి నుంచి కార్మికులను సమీకరించి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహాలక్ష్మి,కార్మికులు సునీత, మంగవ్వ, పోశవ్వ,లక్ష్మి,పద్మ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

## ..ప్రజల ప్రాణాలను కాపాడే దైవ స్వరూపులు: డా. రేఖారాణి

### ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు





గజ్వేల్:01 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేఖారాణి వైద్యులను సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.రేఖారాణి మాట్లాడుతూ, "అమ్మ జన్మనిస్తే.. వైద్యుడు పునర్జన్మ ఇస్తాడు", "వైద్యో నారాయణో హరి" అనే మాటలు వైద్య వృత్తి గొప్పతనాన్ని చాటుతాయని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు అపారమైన ఒత్తిడి, భావోద్వేగాలు, సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. అవిశ్రాంత కృషి, త్యాగం, అంకితభావంతో పనిచేస్తూ సమయం,



పరిస్థితులు, అలసట అనే తేడా లేకుండా ప్రతి రోగి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్యులు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. వైద్యుల సేవలు సమాజానికి అమూల్యమైనవని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, మానవతా దృక్పథంతో సేవలందించిన మహనీయుడిగా కొనియాడారు. అనంతరం ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు డాక్టర్ రాము, డాక్టర్ శ్రీధర్, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ రాకేష్ సింగ్,డాక్టర్లు బిందు, మహేశ్వరి, సమీక్ష, రజిత, సాయి శ్రీ, ప్రియాంక, నర్సింగ్ సూపరింటెండెంట్లు శివపార్వతి, సువర్ణ, ఉమామహేశ్వరి,సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ హెప్సిబా, హెడ్ నర్సులు రాంబాయి, ఉజ్మా ఖాతున్, రమాదేవి, రోజలిన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్లు గౌతమ్, యాదమ్మ, విజయకుమారి, కల్పన, మహేశ్వరి, మంజులత,మంజూష,కార్యాలయ సిబ్బంది లలిత, అఖిల,కమలాకర్, సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేషం శ్రీనివాసచార్యులు

## ఘనంగా ధూప దీప నైవేద్య అర్చక సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం

గజ్వేల్:01 జులై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధూప దీప నైవేద్య పథకం లో కొనసాగుతున్న అర్చకుల నూతన రాష్ట్ర సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ టీ. జీ.వో. అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ధూప దీప నైవేద్య పథకంలో అర్చకులు అందరూ కూడా ఏకతాటిపై ఉండడం ఆనందదాయకంగా ఉందని అది వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఈ అర్చకులు అందరూ కూడా కలిసికట్టుగా ఒక సంఘాన్ని నిర్మించుకోవడం బాధ్యతాయుతంగా వ్యవహారం చేస్తూ అటు ప్రభుత్వానికి ప్రజలకు దేశానికి ఎంతో మేలు చేసేటువంటి కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ధూప దీప నైవేద్య పథకం 2007 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రూపొందిందని అప్పటినుండి ఇప్పటివరకు ఈ పథకంలో కొనసాగుతున్న అర్చకులు అందరికీ కూడా ఎంతో మేలు చేసేటువంటి క్రియ ప్రక్రియను తాను భుజాలపై పెట్టుకుని అందరి శ్రేయస్సు కోరుకుంటున్నారని అందుకు వాసుదేవ శర్మను అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యవర్గానికి ధూపదీప నైవేద్య పథకంలో కొనసాగుతున్న అర్చకులు అందరికీ ప్రభుత్వం తరఫున కావలసినటువంటి ఎటువంటి అభివృద్ధి పనులు అయినా కూడా నా పరిధిలో ఉన్నటువంటి పనులన్నిటిని అర్చకులకు అందే విధంగా నేను కృషి చేస్తానని వారన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ మాట్లాడుతూ రాష్ట్రఅభివృద్ధి జరుగుతున్నటువంటి తరుణంలో అర్చకులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కావాల్సినటువంటి



చిన్న చిన్న కోరికలను నెరవేర్చాలని ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్,హెల్త్ కార్డు, గ్రాంట్ విషయాలు ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రతి అర్చకుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనలో విభేదాలు తేవడానికి ఎంతోమంది కంకణం కట్టుకున్నారని మన అభివృద్ధిని ఓర్వలేక కొంతమంది అర్చకులు కుట్రలు కుతంత్రాలు చేయడం సరైన పద్ధతి కాదని అర్చకుడికి అర్చకుడు సేవ చేయాలి అనేటువంటి దృక్పథంలో అర్చకులు ముందుండాలని అందరూ కలిసికట్టుగా ఉండి మన హక్కులను మనం సాధించుకోవాలని అందుకు ప్రతి అర్చకుడు నాకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికీర్తి అమరేశ్వర శర్మ కోశాధికారి నందనం హరికిషన్ శర్మ గౌరవ సలహాదారులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ కన్వీనర్ గొడవర్తి చక్రధరాచార్యులు మహిళ కన్వీనర్ విశాలాక్షి నూతన కార్యవర్గ సభ్యులు అన్ని జిల్లాల అధ్యక్షా కార్యదర్శి కోశాధికారులు పలు జిల్లాల నుండి వచ్చిన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఓటు కీలకం..కాంగ్రెస్ నేతలు రంగంలోకి

# ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తతే లక్ష్యం

## -అర్హులైన ఒక్కరి ఓటు కూడా తొలగొద్దు.. కాంగ్రెస్ పార్టీ నేతల సూచన..



పటాన్‌చెరు, జులై 1 (ప్రజా కలం) ప్రతిని

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులులేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని బూత్ స్థాయి ప్రతినిధులకు సూచించారు. రామచంద్రాపురంలోని బాలాజీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దరఖాస్తు-6, దరఖాస్తు-7, దరఖాస్తు-8 వినియోగం, 2002 ఓటర్ల వివరాల అనుసంధానం, ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తుల పరిశీలన, సాంకేతిక అంశాలపై బూత్ స్థాయి ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. మరణించిన వారి పేర్లు, రెండు చోట్ల నమోదైన నకిలీ ఓట్లను గుర్తించి జాబితాను ప్రక్షాళన చేయాలని, ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణలో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన అవసరమన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితా కచ్చితంగా ఉండేలా బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి తమ ఓటు వివరాలను పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త వెన్నెల, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు..



## అమీన్‌పూర్‌లో జెన్-జెడ్ జోష్

### అమీన్‌పూర్‌లో ఈవీ సందడి..బ్యాటరీ బండ్లకు బిగ్ బూస్ట్..జెన్-జెడ్‌కు ఎమ్మెల్యే శ్రీకారం..

అమీన్‌పూర్, జూలై 1 (ప్రజా కలం) ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విద్యుత్ ద్విచక్ర వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా అమీన్‌పూర్‌లో జెన్-జెడ్ బ్యాటరీ ద్విచక్ర వాహనాల విక్రయ కేంద్రం బుధవారం ప్రారంభమైంది. బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన ఈ విక్రయ కేంద్రాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు విద్యుత్ వాహనాల వినియోగం అవసరమని, వాటి కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అమీన్‌పూర్ ప్రాంతంలో ప్రారంభమైన ఈ విద్యుత్ ద్విచక్ర వాహనాల విక్రయ కేంద్రం ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతంలో ఆధునిక వ్యాపార సంస్థలు ఏర్పాటవడం శుభపరిణామమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందారం రమేష్ గౌడ్, ఐలాపూర్ నర్సింగ్ రావు, స్థానిక నాయకులు, వ్యాపారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు..

## ఎస్ఐఆర్(సర్ ) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### - మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి

రంగారెడ్డి జిల్లా, జులై 01,(ప్రజా కలం)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కడ్తాల్ మాజీ



సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) కోరారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఎల్ఓల తో కలిసి ఏన్యూమరేషన్ ఫారాల పైన ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, నిర్లక్ష్యం లేదా ఒత్తిడికి తావివ్వకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని బీఎల్ఓలను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోలు కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నందున ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటర్లు కూడా బీఎల్‌వోలతో సహకరించి అవసరమైన వివరాలను సమయానికి అందించాలని లక్ష్మీ నరసింహా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ శైలజ, బిఎల్ఎ కంబాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా జాల దుర్గాప్రసాద్.

సిద్దిపేట ప్రజాకలం జూలై 01.

రాయపోల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రామారం గ్రామానికి చెందిన జాల దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షా రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచనలతో మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా జాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో



బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతానని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

## ఓల్డ్ బోయినపల్లిలో హైడ్రా కూల్చివేతలకు నేతల అక్రమాలు కారణం- బీజేపీ నేత ఏనుగుల తిరుపతి




కంటోన్మెంట్
జూలై 1:ప్రజాకలం ప్రతినిధి

కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ సర్వే నంబర్ ఒకటి లో జరుగుతున్న హైడ్రా కూల్చివేతలు అమాయక ప్రజల జీవితాల్లో తీరని ఆవేదన మిగిల్చిందని బీజేపీ ఏనుగుల తిరుపతి వాపోయారు. రూపాయి రూపాయి కూడబెట్టుకుని కట్టుకున్న ఇళ్లు కళ్లముందే కూలిపోతుంటే, ఇక్కడి ప్రజలు దినదినగండంగా, నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను మోసం చేసి వందల కోట్లు గడించిన కబ్జాకోరులు, దళారీ ముఠాలు దర్జాగా తిరుగుతుంటే, రెక్కాడితే గాని డొక్కాడని సామాన్యులు రోడ్డున పడుతున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే వైఖరిపై ఆయన ధ్వజమెత్తుతూ, హస్మత్‌పేట్‌కు వచ్చిన ఎమ్మెల్యే కనీసం బాధితులను పరామర్శించకుండా వెళ్లడం దుర్మార్గమన్నారు. ఒక వర్గానికి కొమ్ముకాస్తూ, వేయి గజాల ప్రభుత్వ స్థలాన్ని కాజేసి, అక్కడ ఫంక్షన్ హాల్ కట్టిస్తామంటూ కేకులు కట్ చేసి పంచుకున్నారని ఆరోపించారు. వందల కోట్ల ఆస్తులు సంపాదించి పేదలను వంచించిన ఈ భూబకాసురులను, వారి అనుచర బ్రోకర్ ముఠాలను వెంటనే అరెస్ట్ చేసి ప్రజాకోర్టులో నిలదీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, హైడ్రాకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. రాజకీయాలకు అతీతంగా అక్రమార్కులందరిపై చర్యలు తీసుకోవాలని, వారి అక్రమ ఆస్తులను జప్తు చేయాలని కోరారు. ఛత్రిగడ్డలో ఉన్న ముప్పై ఎకరాల భూమితో పాటు, బస్టాప్ పరిధిలోని పురావస్తు శాఖ స్థలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు. వ్యభిచారులు, జూదగాళ్లు, భూకబ్జాదారులుగా మారిన కొందరు నాయకుల భాగోతాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అమాయకుల ఉసురు తగిలి వారికి కాలం చెల్లే రోజు దగ్గరపడిందని హెచ్చరించారు. ఈ అక్రమ సామ్రాజ్యం నుండి ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌కు విముక్తి లభించాలంటే పేదలు కట్టుకున్న ఇళ్లను కాపాడి, వందల కోట్లు కొల్లగొట్టిన కబ్జాకోరులను కఠినంగా శిక్షించాలని ఆయన స్పష్టం చేశారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా ఉపాధి కల్పన అధికారికి జేఏసీ వినతి
### ఉద్యోగులకు టీఏ--డీఏతో పాటు అన్ని హక్కులు కల్పించాలి: జేఏసీ నాయకులు

సిద్దిపేట:01 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధిత ఏజెన్సీలు ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, అలాగే ఉద్యోగుల పీఎఫ్,ఈఎస్ఐ చందాలను కూడా నిర్దేశిత సమయంలో జమ చేయడం లేదని ఆరోపించారు. దీనివల్ల ఉద్యోగులు,



వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో వారి కుటుంబ సభ్యులు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,సంబంధిత ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిని కోరారు. అలాగే అన్ని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించేలా, పీఎఫ్, ఈఎస్ఐ చందాలను తప్పనిసరిగా జమ చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి ఉద్యోగికి టీఏ, డీఏ అలవెన్సులు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రాజమల్లు, కలెక్టరేట్ వింగ్ ప్రెసిడెంట్ కపిల్ రెడ్డి, తిరుపతి, సంతోష్, మౌనిక, అనిల్, ప్రవీణ్, సిద్దిపేట జిల్లా కోశాధికారి చెట్లపల్లి రాజేష్‌తో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనంగా తెచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

### - కందుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం
### - వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్



కందుకూరు,జులై 01,(ప్రజా కలం).

కందుకూరు మండలం నేదునూరు కందుకూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టంలో నూతనంగా తెచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని పాత చట్టాన్ని కొనసాగించాలని దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలలో భాగంగా మండలంలో నే దునూరు గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర కందుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి కి మెమోరాండం ఇచ్చి నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్ మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కూలీలకు చేసింది ఏమీ లేదు అన్నారు రోజురోజు ఉపాధి హామీ నిర్వర్యం చేశారు అన్నారు ఉదయం సాయంత్రం రెండు ఫోటోలు విధానాన్ని తీసుకొచ్చి సర్వర్ ప్రాబ్లం వల్ల ఫోటో రాక కూలీలు వెనుతిరిగి వెళ్లాల్సి వచ్చేది అన్నారు ఇంకా అనేక గ్రామాలలో మూడు నాలుగు నెలలుగా పెండింగ్ వేతనాలు ఇయాల్సి ఉంది అన్నారు చాలీచాలని వేతనంతో కూలీల పొట్ట కొడుతున్నారు అన్నారు ఈరోజు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసివేసి జి రామ్ జి పేరుతో కొత్త చట్టాన్ని తీసుకురావడం ఎంతవరకు సబబు అన్నారు దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేయడం సిగ్గుచేటు అన్నారు గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40 శాతం కోత పెట్టి 60 శాతం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం సబబు కాదు అన్నారు కూలీలకు కనీస వేతనాల గురించి చట్టంలో ఊసే లేదు అన్నారు జి రామ్ జి చట్టం అమలు జరిగితే మెట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది అన్నారు జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి అన్నారు లేనిపక్షంలో గ్రామ గ్రామం తిరిగి కూలీలను ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం కందుకూరు మండల అధ్యక్షులు కొమ్మ గళ్ళ సురేష్ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు రాయికంటి శేఖర్ రాములు జంగయ్య బిక్షపతి మహిళా కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ వేగవంతం

### - ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ.

సిద్దిపేట ప్రజాకలం జూలై 01.

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో వేగంగా, పారదర్శకంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి నమోదిత ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తూ, వాటిని ఎలా సక్రమంగా పూరించాలో వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. అలాగే రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు కూడా బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సహకరిస్తున్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత మండలాల ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఎన్యూమరేషన్ అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తున్నారు.



# గుర్రం కృష్ణారెడ్డికి ఘన నివాళులు

వలిగొండ జూలై 1 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రి గుర్రం కృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బుధవారం జరిగిన ఆయన దశదినకర్మలో



వివిధ పార్టీల నాయకులు పాల్గొని గుర్రం లక్ష్మారెడ్డిని పరామర్శించి, ఆయన తండ్రి గుర్రం కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంజాల రామాంజనేయులు గౌడ్,రేపాక ప్రదీప్ రెడ్డి,దేశబోయిన బాలస్వామి,కసుబా శ్రీనివాసరావు,పైళ్ల రాజావర్ధన్ రెడ్డి,తుమ్మల యుగేందర్ రెడ్డి,నూతి రమేష్,పాశం సత్తిరెడ్డి,మొగుళ్ళ శ్రీనివాస్, వంగాల వెంకన్న,గరిసె రవి,నోముల మల్లేష్,కొముురెల్లి సంజీవరెడ్డి,తుమ్మల వెంకటరెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి,సత్తిరెడ్డి,మాద శంకర్ గౌడ్,రేపాక శ్రీనివాస్ రెడ్డి,కందుల శ్రీను,కదిరేణి మురళి,కొండం కృష్ణమూర్తి,కొండం అశ్విన్ కుమార్,బోదాసు బాలరాజు కందుల శివ,దంతూరి నరసింహ,కొమ్ము రాజు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుతో విద్యార్థులు రాజకీయాలు చేయవద్దు

## - భావితరాలకు విద్యార్థులే దిక్సూచి - బహుజన్ సమాజ్ పార్టీ
## - భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి కత్తుల కాన్షిరాం

భుదాన్ పోచంపల్లి జులై 1 ( ప్రజా కలం )

విద్యార్థుల చదువులతో ఆటాడుతున్న అగ్రవర్ణాల పార్టీలు. విద్యాసంస్థల బంద్‌ల పేరుతో పిల్లల చదువులకు ఆటంకం కల్పిస్తే బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని బహుజన సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కత్తుల కాన్షీరామ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయాల్లోకి వస్తే తమ భవిష్యత్ అంధకారంలోకి పోతుందని అగ్రవర్ణాల పార్టీలు తమ వద్ద ఉంచుకొని బానిసలుగా చేయడమే తప్ప భవిష్యత్తులో ఎదగనివ్వరని అన్నారు. ఉచితాలు అంటే వాళ్ళ అవసరాలకు ఇస్తారు,తప్ప ఉచిత విద్య, ఉచిత వైద్యం వీటికి ఎందుకు దూరంగా ఉంటారు. ఇవి ఇస్తే వాళ్ల ఆటలు సాగవు అని వాళ్లకు తెలుసు ఇప్పటికైనా ప్రజలు మేలుకోవాలని అన్నారు. విద్యార్థుల హక్కులు, సంక్షేమం, విద్యా సమస్యల పరిష్కారం కోసం వివిధ రాజకీయ పార్టీల అనుబంధంగా అనేక విద్యార్థి సంఘాలు పనిచేస్తున్నాయి. అయితే, విద్యార్థుల సమస్యల పరిష్కారం పేరుతో తరచూ విద్యాసంస్థలను బంద్ చేయడం, విద్యార్థులను తరగతులకు దూరం చేయడం, విద్యా వ్యవస్థకు అంతరాయం కలిగించడం వంటి చర్యలు విద్యార్థుల విద్యాభవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ భావిస్తోంది. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన పోరాటాన్ని విద్యార్థులపై మోపడం సమంజసం కాదని బహుజన్ సమాజ్ పార్టీ స్పష్టం చేస్తోంది.

విద్యార్థుల విద్యా హక్కును ఎవరూ హరించే అధికారం లేదు. పిల్లల చదువులకు ఆటంకం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని స్పష్టం చేస్తున్నాము.ప్రభుత్వ పాఠశాలలు , ప్రైవేట్ విద్యాసంస్థలు వాటిని బంద్ చేయించే హక్కు ఏ విద్యార్థి సంఘానికీ లేదని మరోసారి తెలియజేస్తున్నాము అని అన్నారు.సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వంతో, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ అయితరాజు అభియందార్, భువనగిరి జిల్లా కోశాధికారి మీసాల సైదులు, నియోజకవర్గ నాయకులు కుమార్,శ్రవణ్, పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భుదాన్ పోచంపల్లి జులై 1( ప్రజా కలం )

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని, నిర్మాణం పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పోచంపల్లి



మండలంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారో, వాటిలో ఎన్ని పూర్తయ్యాయని , ఇంకా ఇండ్లు ఎన్ని వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు . అలాగే ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ఏమిటి, వాటి పూర్తి స్థితి ఎలా ఉందని అధికారులను ఆరా తీసి ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి మౌళిక వసతులు పూర్తి చేయాలని, తాగునీటి సరఫరా, విద్యుత్, మరుగుదొడ్లు, వంటి సౌకర్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో జాప్యం, అలసత్వం ప్రదర్శించిన అధికారులపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు .పనులలో వేగం పెంచి, నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ,మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి, కౌన్సిలర్ రావుల జంగయ్య అధికారులు పాల్గొన్నారు.

# జియోబ్లాక్‌రాక్ నుంచి తొలి SIF స్కీమ్

## 'ప్రిజమ్ హైబ్రిడ్ లాంగ్-షార్ట్ ఫండ్' ప్రారంభం
## జులై 13 వరకు ఎన్ఎఫ్‌వో.. కనీస పెట్టుబడి రూ.10 లక్షలు

న్యూఢిల్లీ: జియోబ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ (AMC) తన తొలి స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (SIF)ను ప్రారంభించింది.

'ప్రిజమ్ హైబ్రిడ్ లాంగ్-షార్ట్ ఫండ్' పేరుతో తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (NFO) జూన్ 29 నుంచి ప్రారంభమై జులై 13, 2026 వరకు అందుబాటులో ఉంటుంది.

ఈ ఫండ్ ఇంటర్వల్ ఇన్వెస్ట్‌మెంట్ విధానంలో పనిచేస్తుంది. పెట్టుబడిదారులకు వారానికి రెండు సార్లు రిడెంప్షన్ (వెనక్కి తీసుకునే) అవకాశం కల్పించనున్నట్లు కంపెనీ తెలిపింది. డైనమిక్ మార్కెట్ పరిస్థితుల్లోనూ స్థిరమైన రాబడులను లక్ష్యంగా చేసుకునే పెట్టుబడిదారులను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని రూపొందించినట్లు పేర్కొంది.

**వివిధ ఆస్తుల్లో పెట్టుబడులు**

ఈ స్కీమ్‌లో ఈక్విటీ, డెట్, డెరివేటివ్స్‌తో పాటు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాల్లోనూ నిధులను పెట్టుబడి పెడతారు.

యాక్టివ్‌గా నిర్వహించే లాంగ్-షార్ట్ వ్యూహం ద్వారా మార్కెట్ హెచ్చుతగ్గులను అవకాశాలుగా మలుచుకుని దీర్ఘకాలిక లాభాలను అందించడమే ప్రధాన లక్ష్యమని సంస్థ తెలిపింది.

**నిఫ్టీ హైబ్రిడ్ ఇండెక్స్ బెంచ్‌మార్క్**

ఈ ఫండ్‌కు NIFTY 50 Hybrid Composite Debt 50:50 Indexను బెంచ్‌మార్క్‌గా నిర్ణయించారు. బ్లాక్‌రాక్‌కు ఉన్న అంతర్జాతీయ పెట్టుబడి అనుభవం, జియోబ్లాక్‌రాక్ స్థానిక పెట్టుబడి బృందం నైపుణ్యం కలయికతో ఈ వ్యూహాన్ని రూపొందించినట్లు వెల్లడించింది. మెషిన్ లెర్నింగ్‌తో రిస్క్ మేనేజ్‌మెంట్

బ్లాక్‌రాక్ అభివృద్ధి చేసిన 'అలాదిన్' (Aladdin) టెక్నాలజీ ఆధారంగా సిగ్నల్ రీసెర్చ్, బిగ్ డేటా విశ్లేషణ, మెషిన్ లెర్నింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్ సామర్థ్యాలను ఈ ఫండ్ వినియోగించనున్నట్లు సంస్థ తెలిపింది.

**రూ.10 లక్షల కనీస పెట్టుబడి**

సెబీ రూపొందించిన స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (SIF) నిబంధనల ప్రకారం ఈ పథకం అమలవుతుంది. ఇందులో పెట్టుబడి పెట్టాలంటే కనీసం రూ.10 లక్షలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

# ఎస్ఐఆర్ ఫారాల్లో వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి

## - ఓటర్లకు బీఎల్ఓలు పూర్తి సహకారం అందించాలి.
## - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.



రాజన్న సిరిసిల్ల, జూలై 01: ( ప్రజా కలం (ప్రతినిధి) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల్లో అన్ని వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని 33వ వార్డులో బూత్ నంబర్లు 163, 164, 166 పరిధిలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియను ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపించడంతో పాటు, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫొటోను సేకరించాలని సూచించారు. ఫారంలోని ప్రతి అంశాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసి, వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.

ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్‌బాబు, తహసీల్దార్ మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ, జూలై 01 ( ప్రజా కలం (ప్రతినిధి) : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన సుధగోని లక్ష్మీ మృతిపట్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నాయకులు జనార్ధన్ రెడ్డి, బాలయ్య గౌడ్, సతీష్ రెడ్డి, సాయి గౌడ్, అనిల్ రెడ్డి, రాకేష్, కొమురయ్య తదితరులు ఉన్నారు

# జీవీఆర్ కరాటే అకాడమీలో వైద్యుల దినోత్సవ వేడుకలు -- డా. వినూత్నకు ఘన సన్మానం

హైద్రాబాద్ జూలై 1(ప్రజాకలం న్యూస్)

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్ లోని జీవీఆర్ కరాటే అకాడమీలో తపాడియా డయాగ్నోస్టిక్స్ కన్సల్టెంట్ పాథాలజిస్ట్ డా. వినూత్నను బుధవారం ఘనంగా సన్మానించారు. జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి శాలువా, జ్ఞాపికతో డా. వినూత్నను సత్కరించారు. ఈ సందర్భంగా డా. జి.ఎస్.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, వైద్యులు తమ జ్ఞానం, సేవాభావంతో ఎన్నో ప్రాణాలను కాపాడుతూ సమాజానికి అమూల్యమైన సేవ చేస్తున్నారు.వారి సేవలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత. వైద్యుల దినోత్సవం సందర్భంగా డా. వినూత్న ని సన్మానించడం జీవీఆర్ కరాటే అకాడమీకి గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయురాలు విజయితా రెడ్డి మాట్లాడుతూ వైద్యులు సమాజ ఆరోగ్యానికి వెన్నెముక వంటివారు.వారి నిస్వార్థ సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. వైద్యులను గౌరవించే సంస్కృతిని విద్యాసంస్థలు,క్రీడా సంస్థలు ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం. జీవీఆర్ కరాటే అకాడమీ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమైనది" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్స్ అమృతరెడ్డి, సుధాకర్,వెంకట రెడ్డి,మహిమ, ద్వైతతో పాటు అకాడమీ తల్లిదండ్రులు పాల్గొని డా. వినూత్నకు వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




# పటాన్‌చెరులో కాంగ్రెస్‌లో ఫ్లెక్సీల చిచ్చు

## నేతల మధ్య విభేదాలు బహిర్గతం..

పటాన్‌చెరు, జులై 1 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీలో ఫ్లెక్సీల వివాదం తీవ్ర దుమారం రేపింది. పార్టీ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలను సొంత పార్టీ నాయకులే చించారనే ఆరోపణలతో నేతల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. ఈ ఘటనతో గ్రూపు రాజకీయాలు మరోసారి తెరపైకి వచ్చాయి. రామచంద్రపురంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్ఏలకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంత్రులు, ముఖ్య నాయకుల రాక సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేత శాపురం నరసింహారెడ్డి భారీగా ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. అయితే వాటిని సొంత పార్టీ నాయకులే చించారని ఒక వర్గం ఆరోపిస్తోంది. దీంతో నరసింహారెడ్డి వర్గం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. ఫ్లెక్సీల ఏర్పాటులో ప్రోటోకాల్ పాటించలేదని నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేసి అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. సమన్వయం లోపం, ఆధిపత్య పోరు, గ్రూపు రాజకీయాలే ఈ పరిస్థితికి కారణమని పలువురు కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. శాపురం నరసింహారెడ్డి మాట్లాడుతూ, తాను నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నానని, రాజకీయంగా ఎదుర్కోలేక తన ఫ్లెక్సీలను చించారని ఆరోపించారు. కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలోనే ఈ ఘటన జరిగిందని పేర్కొంటూ, ఫ్లెక్సీలు చించే సంస్కృతిని మానుకోవాలని కోరారు. పార్టీ ఆదేశాల మేరకే పనిచేస్తున్నామని, ఈ వ్యవహారంపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు..



# హనుమాజీపేట మాల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ రూరల్, జూలై 01 ట ప్రజా కలం ప్రతినిధిఊ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ మాల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షుడిగా కళ్లెట్ల సురేష్, గౌరవ ఉపాధ్యక్షుడిగా సంకసాల రాజేష్, అధ్యక్షుడిగా సుదమళ్ల ఆనందం, ఉపాధ్యక్షుడిగా ముత్తయ్య, కోశాధికారిగా కళ్లెట్ల నరేష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సంకసాల శశాంక్, సంకసాల అశోక్, సంకసాల అనిల్, శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు.





# చిన్ననాటి గురువుకు ఘన వీడ్కోలు

## : అక్లూర్ సర్పంచ్ జిన్న జనార్ధన్ సన్మానం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జులై 01:

గురువు స్థానం ఎప్పటికీ అజరామరమని అక్లూర్ గ్రామ సర్పంచ్ జిన్న జనార్ధన్ నిరూపించారు. తనకు చిన్నప్పుడు అంగన్‌వాడీలో అక్షరాలు నేర్పిన గురువు, అంగన్‌వాడీ టీచర్ బట్టాజీ బాయమ్మ గారిని ఆయన ఘనంగా సన్మానించారు.గత 37 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్‌గా నిరంతర సేవలు



అందించిన బట్టాజీ బాయమ్మ గారు బదిలీ (ట్రాన్స్‌ఫర్) పై తన సొంత గ్రామానికి వెళుతున్నారు. ఈ సందర్భంగా అక్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆమెకు వీడ్కోలు సభ నిర్వహించారు. సర్పంచ్ జిన్న జనార్ధన్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికగా చీరను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాయమ్మ గారు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, ఆమె సేవలు మరవలేనివని కొనియాడారు.పదోన్నతి పొందిన శ్యామలకు సాదర స్వాగతంఇదే కార్యక్రమంలో, అక్లూర్ గ్రామానికి చెందిన ఎల్లోల శ్యామల గారికి ఘన సన్మానం జరిగింది. గతంలో ఆయాగా పనిచేసిన ఆమె, ఇటీవల పదోన్నతి (ప్రమోషన్) పొంది అంగన్‌వాడీ టీచర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు గ్రామస్తులు ఆమెను సాదరంగా సన్మానించి, నూతన విధుల్లోకి ఆహ్వానిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీచర్ కిషన్, పంచాయతీ సెక్రెటరీ మహేష్, అంగన్‌వాడీ ఆయాలు, గ్రామ ప్రముఖులు మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# వాల్టా చట్టానికి భాగ్యలక్ష్మి కాలనీ తూట్లు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) భూగర్భ జలాలు అడుగంటుతున్న సందర్భంగా వాల్టా చట్టానికి భాగ్యలక్ష్మి కాలనీలో తూట్లు పొడుస్తున్నారు.



నడిరోడ్డుపై బోరువేస్తూ అజమైస్ చెలాయిస్తున్న భాగ్యలక్ష్మి నగర్ వాసి శ్రీనివాస్ రోడ్డును ఆక్రమించి అక్రమంగా బోరువేస్తూ హల్చల్ చేస్తున్నారు. ప్రజల నర్సి రోడ్డుపై బోరు వేయడం నేరమని తెలిసి ఏకంగా 300 ఫీట్లు బోర్ వేశారు. ఆర్ఐ విజయకుమార్ బోరు వేయకూడదని బోరు పనులు నిలిపివేశారు. స్థానికుల ఫిర్యాదుతో బోరు మోటర్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని



బోధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలిపారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా బోర్ల తవ్వకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనకు విరుద్ధంగా రోడ్డుపై నిర్ధాక్షణంగా నిర్లజ్జగా బోర్లు వేస్తూ కాలం వెలదీస్తున్నారు. బోర్లు వేయకూడదని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ బోర్లు వేస్తూ అడిగిన వారిపై ఎదురుదాడికి తిరుగుతున్నారని స్థానికులు వాపోయారు.

# గుర్రం కృష్ణారెడ్డికి ఘన నివాళులు

వలిగొండ జూలై 1 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రి గుర్రం కృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బుధవారం జరిగిన ఆయన



దశదినకర్మలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని గుర్రం లక్ష్మారెడ్డిని పరామర్శించి, ఆయన తండ్రి గుర్రం కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పంజాల రామాంజనేయులు గౌడ్,రేపాక ప్రదీప్ రెడ్డి,దేశబోయిన బాలస్వామి,కసుబా శ్రీనివాసరావు,పైళ్ల రాజావర్ధన్ రెడ్డి,తుమ్మల యుగేందర్ రెడ్డి,నూతి రమేష్,పాశం సత్తిరెడ్డి,మొగుళ్ళ శ్రీనివాస్, వంగాల వెంకన్న,గరిసె రవి,నోముల మల్లేష్,కొమురెల్లి సంజీవరెడ్డి,తుమ్మల వెంకటరెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి,సత్తిరెడ్డి,మాద శంకర్ గౌడ్,రేపాక శ్రీనివాస్ రెడ్డి,కందుల శ్రీను,కదిరేణి మురళి,కొండం కృష్ణమూర్తి,కొండం అశ్విన్ కుమార్,బోదాసు బాలరాజు కందుల శివ,దంతూరి నరసింహ,కొమ్ము రాజు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## 171 మంది లబ్ధిదారులకు రూ.1.71 కోట్ల ఆర్థిక సహాయం

## పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) జులై 01:

నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 171 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,71,19,836 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణతో కలిసి ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమానికి పెద్దపీట: షబ్బీర్ అలీఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల వివరాలు:మొత్తం 171 మంది లబ్ధిదారులలో..షాదీ ముబారక్: 118 మంది లబ్ధిదారులకు రూ.1,18, 13,688కళ్యాణ లక్ష్మి: 53 మంది లబ్ధిదారులకు రూ.53,06,148 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందిప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి కీలక హామీలను విజయవంతంగా అమలు చేసిందని షబ్బీర్ అలీ గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉపాధి కల్పన, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నుడా (చీఖణూ) చైర్మన్ కేశ వేణు, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జులై 15 వరకు ప్రత్యేక పోలీసులు ఆకాంక్షలు: సీపీ

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)జులై 01:

విగ్రహాల ప్రతిష్టాపన ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది. శబ్ద కాలుష్యం నియంత్రణ ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని , ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.

ఊరేగింపులు, సభల నిర్వహణ ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ గారి అనుమతి తీసుకోవాలి. సార్వజనిక ప్రదేశాల్లో నియమాలు మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి. డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపధ్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని , ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.

నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుండిఅప్రమత్తం జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

" ఎ " సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీధుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల




అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:1-07-2026 నుండి తేది:15-07-2026 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# రైతులకు అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాక మల్లేష్ యాదవ్



భూదాన్ పోచంపల్లి జులై 1( ప్రజా కలం )

రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాక మల్లేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జరిగిన శిల్పారామం వేదికగా వానాకాల పంట రైతులు నాట్లు మొదలు పెడుతున్న నేపథ్యంలోనే తనవంతుగా రైతులకు భరోసాగా ఉంటూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం హర్షనీయమని ఆయన తెలిపారు.

రైతు సంక్షేమంతో పాటు తెలంగాణను అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారద్యం లో గత రబి సీజన్ ధాన్యం కొనుగోలు విషయంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేసి 48 గంటల్లో డబ్బులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.

రానున్న రోజుల్లో తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. అందులో భాగంగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తూ, ఉచిత విద్యుతిస్తూ, మహిళలకు మహాలక్ష్మి పథకం,ఉచిత బస్సు ప్రయాణం,దేశానికి ఆదర్శంగా కాంగ్రెస్ ప్రజాపాలన నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ బోడిగే శంకరయ్య,మండల నాయకులు టింగిల్ కార్ వెంకటేష్,కంటే లింగస్వామి, పానగంటి లింగస్వామి, బుర్రి రమేష్ రెడ్డి,పాల్గొన్నారు.

# పంప్ ఆపరేటర్ పై దాడికి పాల్పడ్డ ట్యాంకర్ డ్రైవర్ విధుల తొలగింపు.

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గాజులరామారం సర్కిల్ షాపూర్ నగర్ సెక్షన్, వార్డ్ 291లో గల హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ సివరేజ్ బోర్డులో ట్యాంకర్లకు నీరు పంపించే ఆపరేటర్ గా ఔట్సోర్సింగ్ ఉద్యోగంతో గత 20 సంవత్సరాలుగా పి.కృష్ణ విధులు నిర్వహిస్తున్నాడు. నీటి ట్యాంకర్ కాంట్రాక్ట్ యజమాని ద్వారా డ్రైవర్ గా నియమింపబడి ట్రాక్టర్ వాహనం నెంబర్ టీజీ 13 టి 3025 అదే టాంకర్ వాహనంపై పనిచేస్తున్న డ్రైవర్ రవి మంగళవారం రోజువారి విధుల్లో భాగంగా నీటి కోసం జలమండలి కార్యాలయంకు వచ్చి ట్యాంకర్ లైన్ లో భాగంగా కొంత తగాదా ఏర్పడి అకారణంగా పంప్ ఆపరేటర్ కృష్ణపై బూతులు తిడుతూ దాడికి పాల్పడడం జరిగింది. ఔట్సోర్సింగ్ ఉద్యోగి కృష్ణ దాడి విషయం యూనియన్ దృష్టికి తీసుకెళ్లడంతో హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఆర్ టియు నాయకులు, జలమండలి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ పి.నారాయణ నేతృత్వంలో మంగళవారం హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అండ్ఎస్ బి డీజీఎం అధికారి రవి నాయక్ ను కలిసి విధి నిర్వహణలో ఉన్న కృష్ణపై దాడి చేసిన ట్యాంకర్ డ్రైవర్ పై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా నియంత్రించాలని డీజీఎం కు వినతి పత్రం అందజేశారు. అందుకు డీజీఎం సానుకూలంగా స్పందించి ట్యాంకర్ వాహన కాంట్రాక్టర్ ను పిలిచి దాడికి పాల్పడ్డ డ్రైవర్ రవిని ఇకపై జలమండలి వాటర్ పంపు విధులకు ఆయన రావద్దని సదరు కాంట్రాక్టర్ను ఆదేశించారు, దీనితో కాంట్రాక్టర్ సైతం ఇకపై డ్రైవర్ రవిని విధుల్లో తొలగిస్తున్నట్లు తెలుపడంతో గొడవ సద్దుమణిగింది. ఉద్యోగులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు ఉంటాయని పి.నారాయణ హెచ్చరించారు. ప్రజలకు నీరు అందించడంలో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందిపై దాడి జరగడం సిగ్గుచేటని విమర్శించారు. ఈకార్యక్రమంలో బిఆర్ టియు ప్రధాన కార్యదర్శి బి.కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, రాజారత్నం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిట్కుల్‌లో అభివృద్ధి శంఖారావం

పటాన్‌చెరు, జులై 1(ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చేరు ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి




హామీ ఇచ్చారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుమలత,కమిషనర్ వెంకట కిషన్, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటి నంబర్ల కేటాయింపులో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,ప్రత్యేక నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అనంతరం మునీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ఆరో వార్డులోని ఎస్వీ హోమ్స్ కాలనీలో మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాండు, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, గద్దె రాజు, నవీన్ రెడ్డి, లత, విష్ణువర్ధన్ రెడ్డి, బాబా, బండ రాజుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్
## - కందుకూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ మహాధర్నా
## - అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్
## - ఆర్డీఓ ఏ ఓ సంసుద్దీన్‌కి వినతిపత్రం సమర్పించిన సీపీఐ నాయకులు




కందుకూరు జూలై 1, (ప్రజా కలం)

అర్హులైన పేదలకు వెంటనే ఇళ్లు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపువేరకు కందుకూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు, కార్యకర్తలు, బాధితులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఏ ఓ శంషుద్దీన్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి. దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు నిజమైన అర్హులను పక్కనబెట్టి రాజకీయ సిఫార్సులతో అనర్హులకు ఇళ్లు కేటాయించారని విమర్శించారు. అదేవిధంగా మహేశ్వరం కందుకూరు బాలాపూర్ మండలాలలో అర్హులైన నిరుపేదలు లకు ఇళ్ల పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా వారికి భూమి పొజిషన్ ఇవ్వకుండా అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉండి కాకులను కొట్టి గద్దెలకి వేసినట్టుగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారు తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని సర్టిఫికెట్ ఇచ్చిన వారందరికీ పొజిషన్ ఇచ్చి వారికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు వినియోగంలోకి రాక శిథిలావస్థకు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పేదలు అద్దె ఇళ్లలో, తాత్కాలిక గుడిసెల్లో దుర్భర జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వరం మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్, కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గల రాజు, ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాలో గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు సక్రు నాయక్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, పిచ్చి రాజు, గౌస్య బేగం, రేడియో నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ వి పగటి కళలు- కల్వకుంట్ల కవిత

## - హామీలు నెరవేర్చాలని టీఆర్ఎస్ డిమాండ్

హైదరాబాద్, జూలై 1 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్రంలో ప్రజా అజెండా మారాల్సిందేనని టీ ఆర్ ఎస్ అధినేత్రి కవిత స్పష్టం చేశారు. తాను ఆడబిడ్డగా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తాను నూతన పార్టీని స్థాపించినట్లు ఆమె తెలిపారు. సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండిలో శనివారం ఆమె పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కవిత సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ మండిపడ్డారు.తెలంగాణ సిద్ధించి ఇన్నేళ్లయినా పేదల బతుకులు



మారలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఒక్క హామీని కూడా నెరవేర్చకుండానే మళ్లీ గెలుస్తానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి పైసలు లేవు కానీ, లక్ష కోట్లతో మూసీని బాగు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పెంచుతామన్న పెన్షన్లు పెంచలేదని, కొత్తగా ఇళ్లు ఇవ్వలేదని, తులం బంగారం హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలను వదిలేసి మూసీ, మెట్రో అంటూ పెద్దల కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ వంటి పార్టీలేవీ పేదలకు భారంగా మారిన విద్య, వైద్యం గురించి ఆలోచించడం లేదని.. మగ రాజకీయ నాయకులకు చేతగాని పనిని మీ ఆడబిడ్డగా తాను చేసి చూపిస్తానని కవిత హామీ ఇచ్చారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి రాగానే పేదల జేబులోంచి పైసా ఖర్చు కాకుండా ఉచిత నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందిస్తామని ప్రకటించారు. అలాగే డిగ్రీలు చదివి ఖాళీగా ఉన్న యువత సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు రూ. 2 లక్షల నుండి రూ. 20 కోట్ల వరకు రుణాలు అందిస్తామన్నారు. శ్రీకృష్ణుడి పాంచజన్యం శంఖం తరహాలోనే తాము కూడా ఐదు ముఖ్య ప్రాధాన్య అంశాలతో 'పాంచజన్యం' పేరుతో ధర్మం వైపు పోరాడుతామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సికింద్రాబాద్ ఉద్యమకారులకు ఈ ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వడం లేదని, 250 గజాల స్థలం ఇస్తామని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు. ఉద్యమకారులకు న్యాయం చేయడం కోసం ఉప్పల్ భగాయత్ లో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి, అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఉద్యమకారులకు పంచుతామని కవిత హెచ్చరించారు. ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారికే తమ పార్టీలో తగిన గౌరవం ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్తు మార్చడానికి తనను ఆశీర్వదించాలని ఆమె ప్రజలను కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి కాకి లెక్కలు-కేటీఆర్

## సవాల్ స్వీకరణ చర్చకు సిద్దం,వేధిక ఏదైనా, ఎక్కడైనా సరే




హైదరాబాద్, జూలై 1 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పరిపాలన వైఫల్యాలు, రైతాంగ సంక్షోభంపై రాష్ట్రంలో ఎప్పుడైనా, ఎక్కడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి స్వయంగా సమయం, స్థలం నిర్ణయిస్తే గణాంకాలతో సహా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతానని, ఒకవేళ నిరూపించడంలో తాను విఫలమైతే అక్కడికక్కడే రాజీనామా చేసి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. సీఎం కుటుంబం, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపిడీ వల్లే తెలంగాణ ప్రస్తుతం దివాలా తీసే పరిస్థితి వస్తోందని మండిపడ్డారు.

**రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర ధ్వజం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దారిద్రంతో తెలంగాణపై విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. ఏ దివాలాకోరు మనిషైనా నేను దివాలా తీశాను అని మెడలో బోర్డు వేసుకుని తిరగడని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రాన్ని ఒకసారి దివాలా అని, మరోసారి ఎయిడ్స్ రోగి అని, ఇంకోసారి క్యాన్సర్ పేషెంట్ అని నీచంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశంలో తన సొంత రాష్ట్రాన్ని ఇంతలా కించపరిచే ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదంటున్న రేవంత్ రెడ్డి, మరి 30 నెలల్లో 72 సార్లు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో, ఎవరిని బతిమాలుకోవడానికి వెళ్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాబోయే రెండున్నర ఏళ్లు ఢిల్లీ ముఖం చూడకుండా తెలంగాణలోనే ఉండి పాలన సాగించాలని హితవు పలికారు.

**ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిగా చూపే కుట్ర**

తెలంగాణ ఎప్పటికీ దివాలా తీసిన రాష్ట్రం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ కోటి ఎకరాల మాగాణగా మారి పంటలు, ఆదాయం, సాగునీరు ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి అదనంగా ఇవ్వకపోయినా రాష్ట్రాన్ని అద్భుతంగా ప్రగతి పథంలో నడిపించామన్నారు. అప్పుల పేరుతో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని.. తెలంగాణ అప్పులు కేవలం రూ. 2.70 లక్షల కోట్లు మాత్రమేనని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంటులో సమాధానం ఇచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి రూ. 6 లక్షలు, రూ. 8 లక్షల కోట్లు అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల అవినీతి, లూటీ వల్లే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతోందని ఆరోపించారు.

రైతాంగానికి రూ. 1.13 లక్షల కోట్ల మోసం రైతు బంధు, సంపూర్ణ రుణమాఫీ, కౌలు రైతులకు ఆర్థిక సహాయం వంటి పథకాలను ఎగ్గొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి దాదాపు రూ. 1.13 లక్షల కోట్లు బాకీ పడిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత, కరెంటు కోతలు, పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలతో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంటే.. క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా ప్రభుత్వం సంబరాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు, ఉద్యోగులకు ఇవ్వడానికి పైసలు లేవు కానీ, ఢిల్లీలో రాహుల్ గాంధీకి మాత్రం రూ. 1000 కోట్లు ఇస్తామనడం రేవంత్ రెడ్డి తీరుకు అద్దం పడుతోందన్నారు. ఒకవైపు నిధులు లేవంటూనే, రూ. 200 కోట్లతో సొంతానికి రాజభవనం నిర్మించుకుంటూ, దానికి అర్ధరాత్రి దొంగచాటుగా పూజలు నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

**సవాల్ స్వీకరించే దమ్ముందా?**

రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ అయినా, లేదా నిరుద్యోగులను మోసం చేసిన అశోక్ నగర్ అయినా.. ఎక్కడైనా రేవంత్ రెడ్డితో చర్చకు తాను సిద్ధమని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో కొడంగల్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పి పారిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో అన్ని రంగాలు అగ్రస్థానంలో ఉంటే, రేవంత్ రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్, జీఎస్టీ వసూళ్లు, వాహనాల రిజిస్ట్రేషన్లు అన్నీ పాతాళానికి పడిపోయాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మందగమనం, మందు గమనం తప్ప ఏమీ లేదని, మద్యంపై రేవంత్ రెడ్డికి అంత నిబద్ధత ఉంటే రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించాలని సవాల్ విసిరారు.కేసీఆర్ పై మాట్లాడి తన స్థాయిని పెంచుకోవాలనే ఐడెంటిటీ క్రైసిస్ లో రేవంత్ రెడ్డి ఉన్నారని కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలను ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ఆయనకు బాహుబలి సినిమాలోని భల్లాలదేవుడు లేదా ఆయన ఆరాధ్యుడైన హిట్లర్ కు పట్టిన గతే పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు.

# మల్కాజిగిరి వీణాపాణి నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో దొంగతనం

మల్కాజిగిరి,జూలై01(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీణపాణి నగర్ లో గల నల్ల పోచమ్మ ఆలయంలో బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డాడు. సీసీ కెమెరాలకు కవర్ కాకుండా ముఖానికి మాస్క్ ధరించి చేతులకు బ్లౌజులు ధరించి, సీసీటీవీ



కెమెరా పై టవల్ వేసి పోలీసులకు చిక్కకుండా దొంగ ఆలయంలోకి ప్రవేశించి ఆలయ ఉండిని పగలగొట్టి హుండీలో ఉన్న నగదును దొంగిలించినట్లు పోలీసులు, స్థానిక ఆలయ కమిటీ వారు చెబుతున్నారు. దొంగతనానికి పాలుపడ్డ 20 నుంచి 30 నిమిషాల సమయం మొత్తం కూడా ఆలయ సీసీ కెమెరాలలో నమోదయింది. ఆలయ కమిటీ వారు ఇచ్చిన ఫిర్యాదుతో మల్కాజిగిరి పోలీసులు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్లూస్ టీం సహకారంతో కేసును దర్యాప్తు చేస్తున్నారు.




# హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ గా అజిత్ రెడ్డి బాధ్యతలు

సిటీ బ్యూరో: జులై 1:ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ గా బి.అజిత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. రసూల్ పురాలోని మెట్రో రైల్ భవన్ లో ఆయన బాధ్యతలు చేపట్టారు. హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎండీ అజిత్ రెడ్డి హెచ్ఎంఆర్ఎల్ ఉన్నతాధికారులతో ఫేజ్ -1, ఫేజ్-2 తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



కొత్త అదనపు ఎండీ బాధ్యతలు చేపట్టిన అజిత్ రెడ్డి ని హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద మోహన్,జనరల్ మేనేజర్లు ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, డి.సూర్యప్రకాశం, శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ వై. సాయపరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com